
రు. 20/-
సంకల్ప బలం
జూలై 2021
సామాజిక విలువల మాసపత్రిక
91వ జయంతి సందర్భంగా
స్మృత్యంజలి



# బోనాల సందడి


Red Sea
MOODIA BOOK DEPOT
BOOK SELLERS
Commercial
BOOK CENTER
A CENTRE OF ISLAMIC BOOKS




చైతన్యం సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

జూలై 2021

వ్యవస్థాపక సంపాదకురాలు

తీగవరపు శాంతి

సంపుటి -10 సంచిక - 10


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| హితోక్తులు | 6 |
| మురళీనాదం | 7 |
| కొత్తావు - కట్టుగుంజ | 9 |
| ఆ ఊరి బడి | 13 |
| వేదులాన్వయు పలుకు | 15 |
| పూరీ జగన్నాథస్వామి వైభవం | 16 |
| సప్త మోక్ష నగరాలు | 19 |
| 116 కందాల్లో సుందరకాండ | 23 |
| గ్రీసు దేశపు పురాణ గాథలు | 26 |
| ప్రేమంటే ఇంతే | 29 |
| యోగ ద్వారా మధుమేహ నియంత్రణ | 31 |
| అమ్మ భాష | 33 |
| నవవిధ భక్తులు | 36 |
| మా ఊరి నందుల కథ | 39 |
| శ్రీ వచన భూషణం | 41 |
| క్రాస్ వర్డ్ పజిల్ కథా కమామీషు | 43 |
| మన తెలుగు సామెతలు | 45 |
| మనన చెన్నప్ప | 47 |
| మనమూ మారాలి | 49 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

## ఇంటర్ అమ్మాయి ఐక్య రాజ్య సమితిలో ప్రసంగించ బోతోంది !

సస్టైయినబిలిటీ .... దేన్నైనా కొన్నేళ్ల పాటు ఉపయోగించడం, తద్వారా వృధాను అరికట్టడం. ఈ విధానానికి ఇటీవల ప్రాధాన్యం పెరిగింది. దీన్ని నెలసరి వినియోగించే ఉత్పత్తుల విషయం లోనూ పాటించాలంటోంది గుహార్ గోయల్. ఈ విషయంలో తన "గ్రీన్ పీరియడ్స్" క్యాంపెయిన్ ద్వారా అవగాహన కల్పిస్తోంది. "ఐక్యరాజ్య సమితి" కార్యక్రమంలోనూ ప్రసంగించనుంది.

తన మొదటి నెలసరి సమయంలో గుహార్ చాలా ఇబ్బంది పడింది. శానిటరీ ప్యాడ్ ల కారణంగా ఒళ్ళంతా దద్దుర్లు వచ్చేవి. దీంతో వాళ్ళ అమ్మ మళ్ళీ వాడుకుందుకు వేళాయె ప్యాడ్లను ఇచ్చింది. గుహార్ కు మొదటి నుండీ పర్యావరణంపై ప్రేమ ఎక్కువ. అమ్మ ఇచ్చిన ప్యాడ్ పర్యావరణానికి హితమైనవి కావడంతో సంతోషపడింది. స్నేహితురాళ్లతోనూ వీటి గురించి చర్చించింది. వాళ్లు వాళ్ళ ఇబ్బందుల్ని చెప్పారు. అప్పుడే వీలైనంతమందికి అవగాహన కల్పించాలనుకుంది. 17 ఎళ్లా గుహార్డీ బెంగుళూరు. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతోంది. మార్కెట్లో దొరికే శానిటరీ ప్యాడ్ లపై కొంత పరిశోధన చేసింది. వాటిల్లో స్టైరిన్, క్లోరో ఫామ్ , క్లోరోమీథేన్ వంటి ప్రమాదకర రసాయనాలను వాడుతున్నారని తెలుసుకుంది. ఇవి వాడితే వారికే కాకుండా పర్యావరణానికి కూడా ఎంతో హాని కలిగిస్తున్నాయని అర్ధమైంది ఆమెకు. వీటి వినియోగం విషయంలో చైతన్యం తేవాలనుకుని స్నేహితులతో కలిసి స్కూల్స్ , బహిరంగ ప్రదేశాల్లో వందల ప్రోగ్రాములు నిర్వహించింది. తన కృషికి ఫలితంగా కిండల్ నుండి సోషల్ ఆంత్ర ప్రెన్యూర్షిప్ రికగ్నిషన్ అవార్డుకింద రూ 20, 000 గెలవడమే కాక ఈ ఏడాది 1ఎం 1బీ ఫౌండేషన్  నిర్వహిస్తున్న 'ఫ్యూచర్ లీడర్స్' ప్రోగ్రామ్ 'లో ఫైనలిస్ట్ గా ఎంపికైంది. సస్టయినబిలిటీ పై పని చేస్తున్న యువతను, వారి విధానాలను ప్రపంచానికి తెలియ జేసే కార్యక్రమం ఇది. దీని ద్వారా డిశంబర్ లో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్య సమితి కార్యక్రమంలో సస్టయినబిలిటీ పై  గుహార్ప ప్రసంగించనుంది. ప్రతీ విద్యార్థి గుహార్ను ఆదర్శంగా తీసుకుని అందరూ కనిపెట్టినవి ఉపయోగించడం కాకుండా క్రియేటివిటీ పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మన దేశంలో ఎన్నెన్నో అందాలు .

మన దేశం చాలా అందమైన దేశం. కానీ మనం మన దగ్గర ఉన్న అందాలకు ప్రాధాన్యతను ఇచ్చి, అందంగా తీర్చి దిద్ది ప్రజలను ఆకర్షించలేక పోవడం తో దేశం ఆర్ధికంగానేకాక , అందాల దేశంగా కూడా పేరు సంపాదించు కోలేక పోతోంది. విదేశాలలో అయితే చిన్న చిన్న లేక్ వ్యూ అని, రియల్ స్టోన్స్ అందాలు అనీ, అందమైన కొండలు అనీ, అందమైన చెట్లు అనీ, వాటర్ బొట్స్ అనీ, వాటర్ ఫౌంటైన్స్ అనీ, కొండల  మధ్యలో ట్రైన్స్ అనీ ఎదో విధంగా ప్రజలను ఆకర్షింప చేసి, విదేశాలలో తెగ డబ్బు చేసుకుంటున్నారు . దేశాన్ని అందంగా కూడా చేసుకుంటున్నారు. కానీ మన దేశంలో నిజానికి ఎంతో విలువైన, అందమైన ప్రకృతి సంపద ఉన్నా మనకి అభివృద్ధి చేసుకోవడం లేదు. ఇప్పుడు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాల,  స్థానిక సంస్థలతో కలిసి ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యంతో దీనికి జవ సత్వాలు చేకూర్చే ప్రయత్నం చేస్తానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.  కేంద్ర పర్యాటక శాఖా మంత్రిగా హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లో ఈ రంగం అభివృద్ధిపై దృష్టి పెడతానని చెప్పారు.

## రోదసీలోకి తెలుగమ్మాయి.

విను వీధిలో చారిత్రాత్మక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రోదసీలోకి మన తెలుగమ్మాయి  గుంటూరుకి చెందిన బండ్ల శిరీష తొలిసారి ప్రవేశించడం అందరికీ ఆనందాన్ని కలిగిస్తోంది. ప్రముఖ అంతరిక్ష సంస్థ వర్జిన్ గెలాక్టిక్ ఆదివారం మానవ సహిత వ్యోమనౌక వీఎస్ ఎస్ యూనిట్ --22 ను వీఎంఎస్ ఈవ్ అనే ప్రత్యేక విమానం భూమి నుండి 15,000 మీటర్ల ఎత్తుకు తీసుకు వెళ్ళి, అనంతరం అక్కడినుండి రాకెట్ ప్రజ్వలనంతో యూనిటీ -22 మరింత ఎత్తుకు వెళ్లి. చివరిదశలో సొంత ప్రయాణాన్ని ప్రారంభించి, 86.1 కిలోమీటర్ల ఎత్తుకి తీసుకువెళ్లి  అక్కడ 90 సెకన్లు పాటు ఉంది. ఆ ఎత్తు ఎందుకంటే, ఆ ఎత్తులో రోదసి ప్రారంభమవుతుంది. అంటే అక్కడ మనం భారరహిత స్థితిలోకి చేరి తేలుతూ ఉంటాము. ఈ వ్యోమ నౌకలో వర్జిన్ గెలాక్టిక్ సంస్థ వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రాన్సన్తో పాటు మరో ఐదుగురు ప్రయాణించగా వారిలో 34 ఏళ్ల  శిరీష కూడా ఉన్నారు. నాలుగో వ్యోమగామిగా ఉన్న శిరీష వ్యోమనౌక లో మానవ తీరు తెన్నులు సంబంధించి ఫ్లోరిడా విశ్వ  విద్యాలయం  రూపొందించిన ప్రయోగాన్ని నినిర్వహించారు. ఈ యాత్రతో భారత్ నుంచి అమెరికాకు వెళ్లిన వ్యోమగామిగా బండ్ల శిరీష చరిత్ర పుటలకు ఎక్కారు. ఇంతకు ముందు రాకేష్ శర్మ, కల్పనా చావ్లా, భారత  -- అమెరికన్ సునీతా విలియమ్స్ రోదసీలోకి వెళ్లి వచ్చారు.  అంతరిక్షం లోకి అడుగు పెట్టిన తొలి తెలుగు మహిళగా పేరు ప్రఖ్యాతులు గడించింది. ప్రతీ మహిళా ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని విజయవంతంగా వారి

జీవితాలను తీర్చి దిద్దుకోవాలని కోరుకుందాం. శిరీష తల్లి తండ్రులతో పాటు అమెరికాలోని హ్యూస్టన్ లో స్థిరపడ్డారు.

ఉప్పెనలా సైబర్ దాడి

సైబర్ నేరాలు సరికొత్త రూపాలను సంతరించుకుంటున్నాయి. కంప్యూటర్ వ్యవస్థను అతలాకుతలం చేసే రాన్సమ్ వేర్ కు కొనసాగింపుగా సైబర్ నేరగాళ్లు మరో కొత్త ప్రక్రియకు తెర లేపారు. 'సప్లై చైన్ ఎటాక్ పేరుతొ మొదలైన ఈ కొత్త దందా ఇప్పుడు ప్రపంచ వ్యాపార సంస్థలను వణికిస్తోంది. ఇది ఎంత తీవ్రంగా ఉందంటే. అమెరికాలోని అనేక రాష్ట్రాలకు చమురు సరఫరా చేస్తున్న 'కలోనియల్ పైప్ లైన్ సంస్థపై దాడి చేయడంతో ఇంధన సరఫరా లో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడిప్పుడే మనదేశంలోనూ అనేక సంస్థలు ఈ కోరల్లో చిక్కుకుంటున్నాయి. ఆపరేషన్ సిస్టం అసలైంది అయి ఉండాలని , ఉచితంగా ఇచ్చే యాంటీ వైరస్ ను వాడొద్దని, సంస్థలైతే తమకు తాము ప్రత్యేక సైబర్ భద్రతా విధానాన్ని రూపొందించుకోవాలని చెబుతున్నారు. హైదరాబాదులో ఆషాఢమాసం బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్ధలతో తొలి బోనం స్సమర్పించారు . ప్రారంభమైన ఆషాఢ బోనాలు వచ్చేనెల ఆగస్టు 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ప్రతీ ఆదివారం గురువారం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. దర్శనం కోసం వచ్చే భక్తులు విధిగా కరోనా నిబంధనలుం పాటించాలని అధికారులు కోరుతున్నారు. ప్రభుత్వం తరపున అమ్మవారికి మంత్రి తలసాని ఇంద్రకిరణ్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

జనాభా పెరుగుదలతో ఎన్నో సమస్యలు.

సమాజంలో ఏర్పడే అసమానతలకు తోడు జనాభా పెరుగుదల ఎన్నో ప్రధాన సమస్యలకు కారణమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్య నాథ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జనాభా నియంత్రణకు రూపొందించిన నూతన విధాన వివరాలను వెల్లడించిన ఆయన 2026 నాటికి రాష్ట్రంలో జననరేటును 2. 1 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 2. శాతంగా ఉన్న జనన రేటును 2030 నాటికి 1. శాతానికి తగ్గించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. యూపీ లా కమీషన్ రూపొందించిన జనాభా బిల్లు ముసాయిదా వివరాలను ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి యోగీనాథ్ విడుదల చేశారు. జనాభా పెరుగుదల విపరీతమవడం వాళ్ళ రాష్ట్రంతో పాటు దేశాభివృద్ధికి ఆటంకం కలుగుతుంది కాబట్టి జనాభా నియంత్రణ చర్యల్లో భాగంగా ఇద్దరు పిల్లల నిబంధన తీసుకు రానుంది. ఈ మేరకు ఆ రాష్ట్ర లా కమీషన్ ... ముసాయిదా యూపీ జనాభా బిల్లు --2021 ను తయారు చేసింది. ఇది చట్ట రూపంలోకి అమలులోకి వస్తే ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీలకు అనర్హులు. .. అంతేకాదు ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హత ఉండదు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారికి, భవిష్యత్తులో పదోన్నతులు లభించవు. అంతే కాదు ప్రభుత్వం నుండి పొందే ప్రోత్సాహకాలకు కూడా నియమ నిబంధనలు పెట్టింది. ఇటువంటివి దేశానికి కూడా అవసరమేమో ! ప్రతీ రాష్ట్రం ఆలోచించ వలసిన అవసరం ఎంతైనా ఉంది.

థర్డ్ వేవ్ ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధమే.

కరోనా వైరస్ మూడో వేవ్ ముప్పు వస్తే దానిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ స్పష్టం చేశారు. ఇదివరకు వచ్చిన రెండు వేవ్ ల నుంచి రాష్ట్రాలు సరైన పాఠాలు నేర్చుకున్నాయని అన్నారు. 'కరోనా వైరస్ థర్డ్ వేవ్ వస్త్రే ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అనుకుంటున్నాను. ఒక వేళా వచ్చినా సెకండ్ వేవ్, అంతకు ముందుతో పోలిస్తే ఆర్ధిక వ్యవస్థపై థర్డ్ వేవ్ ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని నా అంచనా ' అని రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. వైరస్ విజృంభణను ధీటుగా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పాటు ఇంతకు ముందు వచ్చిన వేవ్ ల నుండి పాఠాలు నేర్చుకున్నాయన్నారు. దెస వ్యాప్తంగా 1500 ప్లాంట్లు సిద్ధమవుతున్నట్లు ప్రధాని మోడీ ఈ మధ్యే వెల్లడించారు. కావున ప్రజలంతా గుంపులుగా ఉండకుండా, నిబంధనలు పాటిస్తూ, తమ తమ ఆరోగ్యాలను జాగ్రత్తగా కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.



మీ ఎడిటర్,

తీగవరపు శాంతి

# హితోక్తులు

కొత్త రామానందం

**న కర్మేణా న ప్రజయా ధనేన**
**త్యాగేనైకేన అమృతత్వ మానశు:**
**పరేణ నాకం నిహితం గుహాయాం**
**విభ్రాజతే యద్య తయో విశంతి**

కర్మలు చేయడం వలన కానీ, సంతానం పొందడం వలన కానీ ధనం సంపాదించడం వలన కానీ అమృతత్వం పొందలేము. ధ్యానంలో చేసే సంకల్ప త్యాగము వలననే కర్మయోగం వలననే అమృతత్వం పొందగలము.

స్వర్గాని కన్నా మించిన హృదయ కుహరం అనే గుహలో ప్రకాశిస్తూ ఉన్న పరమాత్ముడు, ఆత్మ సంయమనం కలిగిన యతీశ్వరులు మాత్రమే పొందగలరు.

**ఆరోగ్యార్థే అర్చయేత్ సూర్యమ్**
**ధర్మ మోక్షాయ మాధవమ్**
**శివమ్ ధర్మార్థ మోక్షాయ**
**చతుర్వర్గాయ చండీకామ్**

ఆరోగ్యం కోసం సూర్యుడిని ఆరాధన చేయాలి. ధర్మం కోసం, మోక్షం కోసం విష్ణువుని ఆరాధించాలి. ధర్మార్థ కామ మోక్షాల కోసం శివుడిని ఆరాధించాలి. నాలుగు కావాలంటే అమ్మవారిని ఆరాధించాలి.

**సత్యం మాతా పితా జ్ఞానం**
**ధర్మో భ్రాత దయాసఖా**
**శాంతిః పత్నీ క్షమా పుత్ర :**
**షడేతా మమ బాంధవా**

సత్యమే తల్లి, జ్ఞానమే తండ్రి, ధర్మం సోదరుడు శాంతి పత్ని, దయ స్నేహితుడు, క్షమ (సహనం) పుత్రుడు.
ఈ ఆరుగురూ నా బంధువులు.

ఈ శ్లోకంలో వ్యక్తి ఉన్నతికి కారణమైన గుణాలే నిజమైన బంధువులని స్పష్టపరిచారు. ఈ గుణాలు పెంపొందించుకుంటే, ఇవే బంధు బలగంగా పనిచేసి ఆత్మోన్నతికి దోహదపడతాయి.

# మురళీ నాదం-కారణ జన్ముడు బాల మురళి



జూలై 6వ తేదీ 1930 ఏకాదశి నాడు ప్రహ్లాదుడు లాగా తల్లి బొజ్జలోనే ఉండి, విద్యాభ్యాసం పూర్తి చేశాడా? అన్నట్లు సరస్వతీ దేవి నాద రూపంలో తూర్పు గోదావరి జిల్లా మలికిపురం తాలూకా శంకరగుప్తంలో మనందరి మనస్సులను డోలలాడించే కీర్తనలు వినడానికి ఈ భూమి మీద జన్మించడం నిజంగా మనందరి అదృష్టం.

అమలాపురం తాలూకా (కోనసీమ) కొమరగిరిపట్నం లో అగ్రహారం ఉంది. అక్కడ ఒక వైపు అంతా "మంగళంపల్లి" ఇంటి పేరు వారు, దానికి ఎదురుగా "పోచిన పెద్ది" ఇంటి పేరు వారి కుటుంబాలు ఉన్నాయి . ఆ రోజుల్లో (1950-1960) అంతా ఖాళీ సమయాల్లో అరుగులు మీద కూర్చునే వారు. అక్కడ కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ దగ్గరలోనే పిల్లలు ఆడుకుంటూ ఉంటె చూస్తూ ఉండేవారు. ఆరోజుల్లో వారికి తమ పర భేదం లేకుండా పిల్లలని అందరినీ సమాన దృష్టితో , ప్రేమతో , అలాగే తప్పు చేసినా మందలించడం చేసేవారు అంతేకాదు తినిపించడం విషయంలో కూడా అంత ప్రేమగా ఉండేవారు. వారి పెంపకానికి గుర్తు ఏమిటంటే ఈ రోజుకి ఆ కుటుంబాల మధ్య, వారి పిల్ల;ల మధ్య అంత ప్రేమ, అన్యోన్యత ఉండడమే. స్వార్ధంగా ఎవరికి వారే , యమునా తీరే అనే కుటుంబాలు నేర్చుకు తీర వలసిన విషయం ఇది.

అలాంటి వాతావరణంలో  శ్రీ "మంగళంపల్లి సింగంభొట్లు" గారి భార్య "మంగళంపల్లి సీతమ్మ గారు" అక్కడ అరుగుమీద కూర్చుని పక్క నే ఉన్న "మంగళంపల్లి సత్యం " గారి ఇంట్లో ఉన్న రేడియోలో వస్తున్న సంగీతం వింటూ , పిల్లలూ గట్టిగా గొడవ చెయ్య కండి. మురళీ పాడుతున్నాడు అనేది ఆవిడ. శ్రీ బాలమురళీ కృష్ణ ఆవిడకి మేన మామ కొడుకు. ఆవిడే కాదు మురళీ పాడుతున్నాడంటే చాలు ఆ రోజుల్లో అంతా అరుగులమీదకి జేరేవారు.

అలాగే ఆవిడకి ఒక్కరే కొడుకు. ఆయన పేరు శ్రీ మంగళంపల్లి రామనరసింహ మూర్తి. ఉద్యోగ రీత్యా ఆయన అమలాపురంలో సెటిల్ అయ్యారు. అంతే కాదు బాలమురళీకృష్ణ కన్నా వీరు ఒక సంవత్సరం మాత్రమే పెద్ద కావడం, బాలమురళీ కృష్ణ కూడా తల్లి తండ్రులకి ఒక్కరే కావడంతో వీరి మధ్య బంధం పెరిగింది. మురళీ కృష్ణ తో పాటు చిన్నప్పటి నుండీ కచేరీలకు ఇద్దరూ కలిసి తిరుగుతూ ఉండేవారు. అంతే కాదు వీరి మేన మామలంతా 10 మంది. అందరూ ప్రావీణ్యులే. ఒకరు జ్యోతిష్యంలో అయితే, ఒకరు వయోలిన్లో, వేరొకరు ఆయుర్వేదంలో . ఇలా అందరిలోనూ విద్వత్తు ఉంది. ఆ అదృష్టంలో భాగంగా శ్రీ "రామనారసింహ మూర్తి గారిని 'వాస్తు జ్యోతిష్యం' వరించించి. ఆయన హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా మంచి పేరు తెచ్చుకోవడమే కాక , వారికి పీఠం ఉండేది. అలాగే వాస్తు జ్యోతిష్యం లో కూడా ప్రపంచ వ్యాప్తంగా వారి భక్తులు, శిష్యులు ఉన్నారనడం లో ఎటువంటి సందేహం లేదు. వారు కాలం చేసి 10 సంవత్సరాలైనా ఇప్పటికీ వారు చెప్పినవి మాకు చెప్పినట్లు జరుగుతున్నాయని, మేము ఇలా ఉన్నామంటే వారి పుణ్యమే అని ఎంతో మంది అంటారు. అంతే కాదండోయ్ బాలమురళీ కృష్ణ గారు కూడా వారి జాతకం ఈయనకే చూపించుకుననే వారుట. ఇవన్నీ చెప్పడానికి ముఖ్య కారణం బాలమురళీ కృష్ణ కుటుంబ నేపథ్యం అంత గొప్పది అని చెప్పడం మాత్రమే.

బాలమురళీ కృష్ణ ప్రపంచ వ్యాప్తంగా ఎంత పేరు ప్రఖ్యాతులు గడించినా, అమలాపురంలో కచేరీ అయ్యాక మరునాడు రామనరసింహమూర్తి గారింటికి వెళ్లి, వదిన సుబ్బలక్ష్మిగారు పెట్టే నేతి ఉప్మా పెసరట్టు ఎంతో అభిమా-నంగా తినేవారు. అలాగే ఢిల్లీ వెళ్లినా, హైదరాబాదు వచ్చినా, తన బంధువులు ఎక్కడ ఉన్నా ఆయన అందరితోనూ ఎంతో ఆప్యాయంగా ఉండేవారు.

ఎంతో నిరాడంబరంగా ఉంటూ ఎటువంటి సాధనా కూడా చెయ్యకుండా ప్రపంచమంతా అంతటి పేరు ప్రఖ్యాతులు పొందడం అంటే అది కారణజన్ములకే సాధ్యం. ఇంట్లో అయినా పాడుతూ ఉంటారా? అంటే అస్సలు "ఊ" అని కూడా అనను అని చెప్పారు. అంతేకాదు రాత్రి పడుకునే సరికి ఎన్నెన్నో భావాలు స్ఫురిస్తూ, పాటలు మదిలో మెదులుతూ ఉంటాయి అన్నారు. అవన్నీ పేపర్ మీద పెట్టచ్చు కదా! అంటే ఆ టైం కి పక్కన ఉండవు కదా! అన్నారు. సరే పోనీ సెల్ ఫోన్ లో రికార్డు చెయ్యచ్చు కదా! అంటే అవన్నీ నాకు రావు అన్నారు. ఇవన్నీ ఎందుకు చెప్పుకోవడం అంటే ఎందరో మహాను భావులు ఉన్నారు మనకి అందుతున్నవి కొన్ని మాత్రమే. ఆ కుటుంబంలో మంగళంపల్లి వారి ఆడపడుచుగా పుట్టడం, దగ్గరనుండి చూసినవి మాత్రమే మీతో పంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ఇలాంటి కారణం జన్ములను ప్రభుత్వం, ప్రజలు గుర్తించి, వారిని తగిన రీతిలో సన్మానాలు, అవార్డులు ఇస్తే అది వారికి కాదు మనకే గర్వకారణం.

మహానుభావుడి పుట్టుకకు ఎదురుచూస్తూ ... శాంతి.

# కొత్తావు - కట్టు గుంజ



భువనచంద్ర

'కొత్త ఆవూ దూడా మనింటి-కొచ్చాయిరా చిన్నీ", సంబరంగా నాతో చెప్పింది దివ్యశ్రీ. పరిగెత్తు-కుంటూ ఇంటికెళ్ళాను.

తెల్లని పాల రంగు ఆవు. దూడది లేత గోధుమ రంగు. దూడ నుదుటి మీద బొట్టులా ఓ తెల్లని మచ్చ ఉంది. ఆ మచ్చ తిరగేసిన తమలపాకు-లా అద్భుతంగా ఉంది. అప్పటి-కి మా ఇంట్లో ఆవులూ, గేదెలూ చాలా ఉన్నాయి. మా నాన్నగారు పాలేరుతో చెప్పి ఓ పెద్ద రాట, ఓ చిన్న రాట (కట్టుగుంజులు) ఏర్పాటు చేశారు. ఆవుని పెద్ద రాటకీ, దూడని చిన్న రాటకీ కట్టేసి వాటి ముందు ఎండు గడ్డి వేశారు. దూడ ముందు కేవలం కొన్ని పరకలు మాత్రమే ఉన్నాయి.

"అదేమిటీ?" అనడిగాను.

"ఆ దూడ పాలు తాగే దూడ. గడ్డి నమలడం దానికి ఇంకా రాదు" మా అమ్మ నవ్వుతూ అన్నది.

---------* ----------

వారంలో రెండు సార్లు ఆవు కట్టు తెంచుకు పోయింది. అందరం వెతికి వెతికి భట్టువారి గూడెం అవతల ఉన్న అడవిలో పట్టుకున్నాం. ఈ సారి కొంచెం గట్టి పలుపునే ఆవుకు వేశారు.

"దూడ ఇక్కడ ఉంది గనక ఆగింది.... దగ్గర్లోనే. దూడ లేకపోతే అది దొరికేదే కాదు" అన్నాడు పోలేరు రాముడు.

రెండు నెలలు గడిచాయి. ఇప్పుడు మిగతా వాటితోటి అంటే మిగతా ఆవులూ గేదెలతోటి కొత్త అవుని కూడా మైదానానికి తోలు-కెడుతున్నాడు రాములు.

"ఇప్పుడు పారిపోదా?" అడిగాను.

"ఇంకెందుకు పారిపోతుంది, దానికి అలవాటై పోయిందిగా.



దాన్ని వదిలేసి వచ్చినా అది సాయంత్రానికల్లా కట్టు గుంజ దగ్గరికి వచ్చి నిలబడుతుం-ది" చెప్పాడు రాములు. ఓ రోజు మిగతావన్నీ టైముకే వచ్చాయి. కొత్తావు రాములు కన్ను గప్పి ఎక్కడికో తప్పుకుంది. చీకటి పడేవరకు వెదికినా కనబడలేదు. చిత్రంగా ఉదయాన్నే చూస్తే అది కట్టు గుంజ దగ్గరే నెమరు వేస్తూ పడుకుని ఉన్నది. రాములు నవ్వుతూ, "చెప్పాను కదా బాబూ, దాన్ని వదిలేసినా తిరిగొస్తుందని" అన్నాడు.

------*--------

"బాస్ ... ఫలానా పరంధామ-య్య ఇచ్చే పసరు మందు వాడితే ఫలానా మహమ్మారి దగ్గరికి కూడా రాదట. రెండు కళ్ళల్లోనూ చెరో చుక్కా మందు వేస్తే రక్తంలో ఆక్సిజన్ లెవెల్స్ అమాంతగా తిరిగి నార్మల్ కి వచ్చేస్తున్నా-యిట. .." కౌసల్య అన్నది మహో-త్సాహంగా". ఆవిడ 'నిర్వాణ' కం-ప్యూటర్ సెంటర్లో టీచర్ కమ్ ఓనర్. సరదాగా నన్ను బాస్ అంటుంది అంతే.

"నాటు మందుల్ని అమ్మ-

కూడదు కౌసల్యా.. సైడ్ ఎఫక్ట్ వచ్చిందంటే బస్.. లైఫ్ ఈజ్ క్లోజ్", అన్నాడు నాతో పాటు నా డ్రాయింగ్ రూమ్ లో కూర్చున్న జగత్ నారాయణ. ఆయన పక్కా 'ఇంగ్లీష్" టైపు. బయటకొచ్చాడంటే సూటూ బూటూ, టై, పైపూ కూడా ఉండాల్సిందే. నేను లుంగీ టైప్. అవసరమైతే తప్ప పేంటు, పంచా వాడను.

"అదేంటి అంకుల్ ... కనీసం ఏభై వేల మందికి ఆ మందు ఇచ్చాడట", జ.నా. వంక చిత్రంగా చూస్తూ అన్నది అన్నది కౌసల్య. "తీసుకున్న వాళ్ళు మూర్ఖులు.. శాస్త్రీయత లేని నాటు మందుల వాడకం అత్యంత ప్రమాదకరం", సిగరెట్ పాకెట్ మీదా, మద్యం బాటిల్స్ మీదా ఉండే స్టాట్యూటరీ వార్నింగ్ ని అనుకరించారు జ. నా.

"దేనికి శాస్త్రీయత ఉంది బాబూ? నువ్వు వాడే కెప్స్యూల్స్ కీ టాబ్లెట్ లకీ ఇంజక్షన్లకా?" నా గొంతులో వ్యంగ్యం నాకే తెలుస్తోంది.

"డియర్ సామాన్యం (నా పేరు సామాన్యరావు), మనిషి మీద ఏ మందు ప్రయోగించాలన్నా, వాటిని ముందు ఎలుకల మీదా, కుందేళ్ళ మీదా, కోతుల మీదా, పందుల మీదా ప్రయోగించి, సక్సెస్ అయ్యాకే వాటిని మనుషులమీద ప్రయోగిస్తారు. ఒక చిన్న టాబ్లెట్ మార్కెట్ లోకి రావాలన్నా కనీసం మూడు నాలుగేళ్ళ క్లినికల్ టెస్టులు జరుగుతాయి తెలుసా?", నావంక గంభీరంగా చూస్తూ అన్నాడు జ.నా.

"మనిషి తినేంత చెత్తని ఏ జంతువులు తినదు. మనకి



పిజ్జాలు కావాలి కోకల కోలాలు కావాలి, నర మాంసం తప్ప అన్ని మాంసాలు తినాలి. బ్రాందీ విస్కీ లాంటి విదేశీవే కాక. కల్లు సారా, ఇప్ప సారా వంటి మహనీయ పదార్ధాలు తాగడానికి కావాలి. ఇక మనిషి 'అలవాట్లు-ఆలోచనలు' గురించి చెప్పనే అక్కర లేదు. మనిషికీ మనిషికీ మధ్య బోలెడు తేడాలు. అలాంటప్పుడు జంతువుల మీద పని చేసిన మందులు మనుషులకెలా సరిపోతాయి? పనికొచ్చినా, కొందరికి మాత్రమే పనికిరావచ్చు. రక రకాల వయస్సుల వారికీ, రకరకాల ఉద్యోగాలు చేసే వారికీ ఎలా పని చేస్తాయి? మనుషుల్లోని వాత శరీరం గల వాళ్ళు వేరు, పిత్త శరీరం అంటే పైత్య గుణం కలిగిన వారు వేరు, శ్లేష్మ శరీరం గలవారు వేరు. అందరికీ ఒకే మందు ఎలా సరిపోతుంది జగత్ బాబూ. గనుల్లో పనిచేసే వాడికీ, గిరిజనుడికీ ఒకే మందంటే ఎలా?", నా గొంతులో వ్యంగ్యమే కాదు కోపం కూడా ధ్వనించింది.

"ఫార్మాస్యూటికల్స్ వారు నీ కంటే నా కంటే తెలివైన వాళ్ళే మిష్టర్ సామాన్యం. నువ్వు ఆలోచించే విషయాలన్నీ వాళ్ళు ఆలోచించలేదని అనుకుంటున్నావా? ఎంతో మంది మీద ప్రయోగాలు చేసి మందు యొక్క నైశిత్యాన్నీ డోసేజినీ నిర్ణయిస్తారు. నీలాగా అచ్చాకునీ పుచ్చాకునీ నమ్మరు", మరింత గంభీరంగా అన్నాడు జ,నా.

"ఓహో వేలాది సంవత్సరాల నుండీ ఈ దేశంలో వాడుతున్న ఆయుర్వేదం కంటే ఇంగ్లీష్ మందులే గొప్పవంటావా? అవి వచ్చి ఎంత కాలం అయ్యిందీ? అలగ్జాండర్ టైములో మైసిన్ లు, మై ఫుట్ లూ ఉన్నాయా? అరిస్టాటిల్ గారు తల నొప్పికి ఆస్ప్రిన్ వాడారా? ఎరిత్రో మైసిన్ వాడారా? అవును గానీ జనాజీ, ఒక ఆయుర్వేద వైద్యుడి దగ్గరికి ఓ పేషంట్ వెడితే మొదట పేషంట్ నాడిని చూసి, రోగ నిర్ధారణ (డయాగ్నైజ్ ) చేస్తాడు. ఆ తరువాత అతని శరీర తత్వాన్ని పరీక్షల ద్వారా పరిశీలించి ఏ మందు ఏ

మోతాదులో వాడాలో నిర్ణయించి, ఆ మందుని కల్వంలో నూరి, గుళికలుగా ఇస్తూ తగిన అనుపానాల్ని తీసుకోవలసిన విధానాలనీ జాగ్రత్తలనీ వివరిస్తాడు. బహుశా ఈ వయసులో నీకు ఆ విషయం గుర్తుండకపోవచ్చును. గుర్తు చెయ్యనా? విరోచనం కాకపోతే ఆవదం తాగించేవారు. తల నొప్పి వస్తే 'శొంఠి కొమ్ము'ని నూరి దాన్ని తలకీ నుదుటికి పట్టించే వాళ్ళు. జ్వరం వస్తే ఆయుర్వేద గుళికలే కాదు లంఖణం చేయించే వారు. అమ్మవారు పోస్తే రోగిని విడిగా కూర్చోపెట్టి ఇంటి చుట్టూ వేప మండలతో మాలలు కట్టే వారు వేప గాలి ధారాళంగా రావాలని. గాయమైతే పసుపు, పంచదారా గాయం మీద జల్లితే రక్త స్రావం ఠక్కున కట్టేది. ఇక దగ్గు జలుబు వస్తే కషాయాలు + మిరియాల చారు తాగించేవారు. గుర్తుకొస్తున్నాయా?", సీరియస్ గా అడిగాను.



"ఏమయ్యా కంటి కలక వస్తే, మిరియం గింజని నూరి రెండు చుక్కలు కళ్ళల్లో వేస్తే ఠక్కున తగ్గేది కదా? చెవిపోటుకి వెల్లుల్లి చుక్కలు చెవిలో వెయ్యడం గుర్తు లేదా? రథ సప్తమి నాడు జిల్లేడాకులు భుజాల మీదా, తల మీదా పెట్టుకుని స్నానం చెయ్యడం మర్చిపోయావా? బోదకాలుకి జలగ వైద్యం చెయ్యడం చూడలేదా? ప్రస్తుతం మందే లేని జబ్బుకి ఎవరో పరంధామయ్య చిల్లు కానీ తీసుకోకుండా వైద్యం చేస్తుంటే శాస్త్రీయత గురించి ప్రశ్నిస్తావా? ఫైవ్ స్టార్ హాస్పిటల్లో కాస్మో, మల్టీ స్పెషాలిటీ, కార్పొరేట్ హాస్పిటల్స్ జాలీ దయా లేకుండా, లక్షలు లక్షలు గుంజుతుంటే మీరంతా ప్రొటొకాల్స్ గురించీ శాస్త్రీయత గురించీ మాట్లాడతారా?" కోపంగా అడిగాను.

"నువ్వెంత గింజుకున్నా లాబ్స్ లో జరిగే పరిశోధనల ద్వారా నిర్ధారించిన మందుల నాణ్యత పుల్లా పుడకా మందులకు రాదు. అయినా అసలా పరంధామయ్య డాక్టరే కాడుగా?" చాలా చాలా గంభీరంగా అన్నాడు జ.నా.

"ఓహో బోలెడన్ని డిగ్రీలు పుచ్చుకుంటేనే డాక్టర్లా? కేవలం నాడి పట్టుకుని రోగాన్ని నిర్ధారించే డాక్టర్ని చూపించు! డాక్టర్లు కాదు జబ్బుని నిర్ణయించేది. ఆ పని ప్రస్తుతం చేస్తున్నవి డయాగ్నోస్టిక్ సెంటర్లు. అంటే మెషీన్లు. మనిషి జబ్బు ఏమిటో వైద్యుడు కాక మెషీన్ చెప్పాల్సిన దౌర్భాగ్యం మనకి దాపురించి దశాబ్దాలు దాటింది. సరే, మందు తయారు చేస్తున్నది ఎవరూ? ఫార్మాస్యూటికల్ కంపెనీలు. అంటే ఈ డాక్టర్లు వ్యాధినీ నిర్ధారించలేరు, మందునీ తయారు తయారు చెయ్యలేరు. మరెందుకూ లక్షలకి లక్షలు గుంజుతూ మానవజీవితాలతో చెలగాటం ఆడటానికా? బిపి కి నాడి కాదు చెక్ చేసేది. దానికో మెషీను. బేటరీ పవర్ తగ్గితే తప్పుడు రీడింగ్ చూపిస్తుంది. అలాగే షుగర్ లెవెల్ చూడాలంటే ఇంకో మెషీను. అక్కడా బేటరీ low అయితే అది చూపించే రీడింగు తప్పుల తడకే. కనీసం పల్స్ కూడా చూడరు. దానికీ పల్స్ మీటరు కావాలంటారా? ప్రకృతిలో లభించే సహజమైన ఔషధాల్ని పక్కన పారేసి కెమికల్స్ ని పేషేంట్ల పొట్టల్లో గుప్పడానికా ఇంగ్లీషు వైద్యం ఉన్నదీ?", కౌసల్య కూడా చర్చలో

పాల్గొని జ.నా. ని నిలదీసింది.

"బుద్ధి లేకుండా మాట్లాడకండి. ఇవ్వాళ అనంతమైన సేవ చేస్తున్నది డాక్టర్లే. మశూచి, క్షయ, ఆటలమ్మ ఇవన్నీ తగ్గించింది డాక్టర్లూ ఫార్మాస్యూటికల్స్ కావా?" కోపంగా అరిచాడు జగత్ నారాయణ.

"బాబూ మశూచీ, క్షయ, ఆటలమ్మ ఇవన్నీ కొత్త జబ్బులేమీ కావే. పూర్వం నుంచీ ఉన్నవే. కొత్త జబ్బులన్నీ కొత్తగా పుట్టించినవే. పేర్లు కావాలా? డెంగీ, చికెన్ గున్యా, స్వైన్ ఫ్లూ, బర్డ్ ఫ్లూ ఇవన్నీ ఎక్కడివీ? ఆంత్రాక్స్ గురించి అమెరికా వాళ్ళు చేసిన హడావుడి అంతా ఇంతా కాదని నీకు తెలీదా? మరి ఆ జబ్బులకి మందుల్ని కనుక్కున్నామన్న మహా గౌరవ మందుల కంపెనీలన్నీ ఆ జబ్బులు వచ్చినప్పుడు కోట్లాది కోట్లు డబ్బు కొల్లగొట్టడం తప్ప మానవాళికి ఏంచేశాయి? అయ్యా, అప్పుడు కూడా సామాన్యుడు మీ ఫైవ్ స్టార్ హాస్పిటల్లో చేరలేదు. సాంప్రదాయ వైద్యాన్నే నమ్మి బతికి బయటపడ్డాడు. ఘనత వహించిన కార్పొరేట్ ఆసుపత్రుల్లాగా మందు లేని జబ్బుకి వైద్యం చేస్తున్నామంటూ కోటానుకోట్లు కొట్టలా ... సాంప్రదాయ వైద్యులు", అన్నాను.

"తొందరెందుకూ నేడో రేపో యీ చిట్కా, నాటు వైద్యాల సంగతి తేలిపోతుందిగా!", తాపీగా అన్నాడు జ.నా.

"నిజాన్ని బతికి బట్ట కట్టించినప్పుడే అసలు సిసలు నిజం తేలుతుంది. బాబూ, ఇంగ్లాండు వాడు మనని పాలించీ పాలించీ ఇరవై ఆరు ముక్కల ఇంగ్లీషుని మన తలకెక్కించి మన భారతీయ భాషలన్నిటినీ అణగదొక్కాడు. కొన్నిటిని పూర్తిగా చంపేశాడు. మనదనే వైద్య విధానాన్నీ, మనదనే వైద్య విధానాన్నీ మనదనే ఆర్థిక, విద్యా, న్యాయ, వైద్య విధానాల్నే మనం నెత్తికెక్కించుకుని కట్టుబానిసలయ్యాం.

మా కొత్తావుని బయటకి వదిలేసినా మళ్ళీ తనంత తాను కట్టు గుంజ దగ్గరకే చేరుతుంది. కారణం తన స్వాతంత్ర్యాన్ని తానే మరచి పోయి , కట్టు బానిసత్వానికి అలవాటు పడిపోయింది. మనము కట్టు బానిసలమే. ఇంగ్లీషోడు వెళ్లిపోయాడా? వాడ్ని వెళ్ళగొట్టామా? లేదు. వాడిని మన అణువణువునా నింపుకున్నాం, ఆఖరికి మన ధర్మం కూడా మనం విడిచేసాం. భాయీ జగత్ నారాయణ్, ఇప్పటికైనా మన కళ్ళు మనం తెరచుకోకపోతే మన తరవాత వచ్చే తరతరాలు కూడా కొత్తావులే అవుతాయి". లేచి నిలబడ్డాను. కౌసల్యా లేచింది. పైపుని విదిలించి, కొత్తగా పొగాకు నింపి మళ్ళీ పైపు వెలిగించి, గుప్పున పొగ వదులుతూ, "విశ్వనాథ సత్యనారాయణగారు వ్రాసిన ధూమరేఖా నాస్తిక ధూమం చదివావా నువ్వు? చదవకపోతే చదువు.చదువు", అని ముందుకి నడిచాడు. ఇంకేం చెప్పనూ!

అసలు కథ వారం తరవాత జరిగింది. ఈ వారంలో చాలా విచిత్రాలు జరిగాయి. పెద్దలు పరంధామయ్య గారి మందుని పబ్లిక్ గా శల్య పరీక్షలు చేయాలని నిర్ణయించారు.

"అవునూ ... ఘనత వహించిన వారిచ్చే ట్రీట్మెంటుని కూడా 'పబ్లిగ్గా' చూపిస్తే మరీ బాగుంటుందిగా! అవేవో క్లోజ్డ్ రూముల్లో ఎవర్నీ లోపలికి రానీకుండా, చివరి చూపు కూడా దక్కకుండా చెయ్యడం ఎందుకూ? అప్పుడు యీ శల్య పరీక్షలూ శీల పరీక్షలూ అక్కరలేదుగా?" కోపంగా అడిగింది కౌసల్య.

"వాళ్ళేం మిమ్మల్ని బొట్టెట్టి రమ్మనడం లేదు", కోపంగా అన్నాడు జ.నా. (జగత్ నారాయణ). ఇద్దరూ లేచి వెళ్లిపోయారు. సుడిగాలిలో ఆకులు ఎగిరి పోయినట్టు కరోనాతో ప్రాణాలు ఎగిరిపోతున్నాయి. గాలి నిండా వినీవినిపించని హాహాకారాలే. నా మిత్రుడు సుదర్శనం వారం తరవాత ఓ న్యూస్ మోసుకొచ్చాడు, బై... సెల్ ఫోన్. విషయం ఏమంటే కౌసల్యా, జగత్ నారాయణ్ ఇద్దరూ కరోనా బారిన పడ్డారని. కౌసల్య ఓ పే.... ద్ద ... మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో చేరితే, జగత్ నారాయణ పరంధామయ్య మందు తీసుకుంటున్నాడనీ.

అయ్యా ... అన్ని నదులూ సముద్రానికే .... అన్ని 'పతు'లూ ఆరోగ్యానికే.

ఇక చెప్పేదేముందీ!

మళ్ళీ కలుద్దాం.

మీ భువనచంద్ర

# ఆ ఊరి బడి

## ఎలెక్ట్రాన్




ఆ ఊరి పేరు ఏదైనా కావొచ్చు. కానీ అది విద్యాసౌకర్యాలు లేని ఒక పల్లెటూరు. చిన్నా, పెద్దా రైతులకు వ్యవసాయధామం. ఓ పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో ఉంది. పదిహేను సంవత్సరాలక్రితం సంతులేని ఒక కామందు కామేశం ఆరుగదులు, రెండు మండువాలు కల తన పెంకుటిల్లునీ, చుట్టూతా ఉన్న విశాలమైన పెరడునీ ధారాదత్తం చేసి, ఒక ప్రాథమిక పాఠశాలను పంచాయితీ వారి అధ్వర్యంలో ప్రారంభం చేశాడు. పాతిక ఎకరాల భూమిని చెల్లెళ్ళు ఇద్దరికీ చెరిసగం ఇచ్చేసి వారినీ, బావగార్లనీ సంతృప్తి పరిచాడు. అంతవరకు పాఠశాలలేని ఊరు కావడం మూలాన అధిక సంఖ్యలో పక్క పల్లెలనుంచి కూడా విద్యార్థులు వచ్చి చేరడంతో రెండేళ్లలో మాధ్యమిక పాఠశాల స్థాయికి వచ్చేసినా, కామేశం దంపతులు ఒక ప్రమాదంలో మరణించడంతో, అజమాయిషీ లేక తిరోముఖం పట్టింది. తను ఉంచుకొన్న అయిదెకరాలూ తమ తదనంతరం పాఠశాలకే వచ్చేటట్లు వీలునామా రాయడంతో ప్రభుత్వం దానిమీద డేగకన్ను వేసి, పేదలకు ఒంటిగదుల ఆవాస గృహాలు నిర్మించి ఎన్నికల వాగ్దానం నిలుపుకొంది. సందట్లో సడేమియాల్లాగా పంచాయితీ అధ్యక్షుడూ, మండలనాయకుడూ కొంత భూమిని దొంగ కొలతలతో నొక్కేశారు.

కామేశం భయం లేకపోవడంతో పాఠశాలకి నియుక్తులైన ఉపాధ్యాయులు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణంలో ఉండి, వచ్చీ, రాకా పాఠశాల అనే విద్యానిలయానికి భాష్యమే మార్చివేశారు. విసుగెత్తిన కొందరు తల్లి దండ్రులు తమ పిల్లల్ని ప్రతి రోజూ పట్టణం పంపించేయడంతో పాఠశాలలో బాలబాలికల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. విద్యార్థులు లేని వంకతో జిల్లాపంచాయితీ విద్యాసంఘం ఉపాధ్యాయుల సంఖ్య ఇరువురుకి తగ్గించేయడం జరిగింది. ఆ సంఖ్య అలాగే రెండువద్ద నిలబడిపోయినా, ఉపాధ్యాయులు మట్టుకు మూడేసి నెలలకోసారి పావులు కదిపి, బదిలీలు చేయించుకొని పారిపోయేవారు. ఆర్థికంగానూ, ఇతరత్రానూ పట్టణానికి పిల్లల్ని పంపే వెసులుబాటు లేనివారు చేసుకొన్న విజ్ఞప్తులు బుట్టదాఖలే అయ్యాయి తప్ప, పట్టించుకొనే వారు లేకపోయారు. ఆ సమయంలో రామలింగం అనే ప్రధానోపాధ్యాయుడుని కోనసీమ కొననుంచి ఆ ఊరిపాఠశాలకి బదిలీ చెయ్యడం జరిగింది. తన స్థాయి ఉద్యోగి వెంటనే విడుదలై వెళ్లిపోయాడు. రెండో వ్యక్తి శ్యామలరావు ఆ ఊరినుంచి బయటపడ్డానికి చేసే ప్రయత్నాల్ని,

పాఠాలు చెప్పడంలో అనాసక్తిని గమనించిన రామలింగం హితవు పలికాడు.
"స్వప్రయోజనాలకోసం ఇలా విద్యార్థుల చదువులతో ఆట-లాడుకోవడం మంచిది కాదు. మీ కాపురం పది కిలోమీటర్ల దూరంలోని పట్టణంలోనే ఉంది కాబట్టి మీరు ప్రతిరోజూ సైకిల్ మీద సులువుగా వచ్చి పోవచ్చు."
శ్యామలరావు తన ప్రయత్నా-లని మోటార్ సైకిల్ వేగంతో ముమ్మరం చేసి బదిలీ ఉత్తర్వు-లు తెచ్చుకొన్నాడు. ఉత్తర్వులు వచ్చిన మరుదినం నుంచి యా-గీపెట్టి, వారం రోజుల్లో ఊరు వది-లిపెట్టి వెళ్లిపోయాడు.
అప్పటికి పాఠశాలలో ఉన్న వి-ద్యార్థుల సంఖ్య కేవలం నలభై. ఏడవ తరగతిలో ఇద్దరు, ఆరవ తరగతిలో ఇద్దరు, మిగిలిన అన్ని తరగతుల్లోనూ అటూ ఇటూగా ఏడుగురు. మొత్తం ఆడపిల్లల సంఖ్య పది. అ నలభై మంది విద్యార్థుల తల్లిదండ్రుల్నీ రామలింగం బడికి ఆహ్వానించి ఓ రెండుగంటలు మాట్లాడి వా-రికున్న సాధక బాధకాల్ని, పిల్ల-లపట్ల వారు పెంచుకొన్న ఆశల్ని గురించి తెలుసుకొన్నాడు. తన మనసులోని ఆలోచనలను వారితో పంచుకొన్నాడు.
అటుపైన కొందరు ఊరిపెద్దల్ని కలుసుకొన్నాడు. గ్రామం చిన్న-దైనా రాజకీయాలకు మట్టుకు లోటు లేదని గ్రహించాడు. ఓ ఇద్దరు ధనికరైతులు అజ్ఞాతంగా ధనసహాయం చేశారు. కామేశం బావలిద్దరూ మహానగరాల్లో పెద్ద ఉద్యోగస్థులే. ఒకరిది విజయ-వాడ, మరొకరిది విశాఖపట్నం. రామలింగం వెళ్ళి వారిని కలుసు-కొని స్కూలు అధ్వాన్న పరిస్థితిని గురించి వివరంగా చెప్పాడు.
కామేశం పెద్ద చెల్లిలి భర్త వెం-కట్రాజు వెంటనే స్పందించాడు. "నా పెద్దకూతురు పావని భర్త పోలీసు ఉద్యోగి. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు పోగొట్టుకొన్నా-డు. నా కూతురు ఇంటర్ ప్యాస-యింది. ఒక అయిదేళ్ళ కుర్రవా-డు. అత్తింటి ఆదరణ కరువై నా దగ్గరకు వచ్చినా, ఆమెకు ఆత్మా-భిమానం ఎక్కువ. భర్త పింఛను వస్తుంది. ఆర్థికంగా తనను తాను పోషించుకోగలదు. ఆమె వచ్చి తన మేనమామగారి ఊరిలో అదే మీరు ఉద్యోగం చేస్తున్న ఊరిలో ఉండి, పిల్లలకు ఉచితంగా పాఠాలు చెప్పగలదు. మీకు ఆర్థిక సహాయం చేసిన ఇద్దరిలోనూ ఒకరు నా దగ్గరి బంధువు. కామే-శంగారు మాకిచ్చిన భూముల్ని అతనే చూస్తూ ఉంటాడు. నా కూతురు వారింట అద్దెకు ఉం-డగలదు. ఏమంటారు?"
పుట్టింటి ఆదరణకి తన కోడళ్ళు అడ్డం వస్తున్నారన్న సంగతి వెం-కట్రాజు మనసులోనే ఉంచేసుకు-న్నాడు.
రామలింగం కొంచెంగా విస్తు-పోతూ అన్నాడు. "లక్ష్మీ కటాక్షం కోసం వచ్చాను. సరస్వతీ కటాక్షం చూపుతున్నారు. అంతకంటేనా?"
కామేశం రెండో చెల్లెలి భర్త మొదట్లో కాస్త విముఖత చూపించాడు. ఆమె భర్తని చాటుగా పిలిచి మందలించింది. "మా అన్న మా ఇంటిని సరస్వతీ నిలయం చేసి ఊరికి సమర్పిం-చాడు. మనకేమీ రిక్తహస్తం చూ-పించలేదు కదా? మనకిప్పుడు డబ్బుకేమీ లోటులేదు. ఓ రెండు లక్షలు విరాళంగా ఇవ్వండి. మీరు సుముఖంగా లేకపోతే నేనే ఆ పని చేస్తాను. అది మీకు గౌరవంగా ఉండదు. ఆలోచిం-చుకోండి."
స్త్రీకి ఆర్థికస్వాతంత్ర్యం ఉంటే భర్త అంతగా ఎదురు చెప్పలేడు. అతను గది వదిలి బయటకు వచ్చి, రెండు లక్షలకి రామలింగం పేరిట చెక్కు రాసి ఇచ్చాడు.

(ఇంకా వుంది)

# వేదులాన్వయు పలుకు -8



వేదుల సుబ్రహ్మణ్యం

నమ్మకము వీడకుండగ నెమ్మితోడ
నెల్లరకు శ్రేయమందించి యిహము పరము
నొసగు దివ్యశక్తిని గొల్చుచుండు మెపుడు
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 71

జీవితంబెల్ల నార్జించి చిట్టచివర
ధనము నెంతగ కూడబెట్టినను రాదు
కాటికొక్కటి నూలుపోగైన తోడు
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 72

ఆకలికి తాళజాలక అలమటించు
వాని కీయదు ధనము సుంతైన తృప్తి
పట్టెడన్నము చాలు క్షుద్బాధ తీర్ప
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 73

ధర్మబద్ధముకాని యేకర్మమైన
కలుగ జేయదు ఫలమేమి కలనుగూడ
భక్తితో జేయు సత్కర్మ ఫలిత మొసగు
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 74

ప్రాణముల వీడి నంతనె ఫలములేదు
వైరి నెదిరించి జేబట్టు పోరునందు
పుడమి గూలిన ప్రాప్తించు పుణ్యగతులు
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 75

సంఘశక్తుల సాయము సంతరించి
ప్రజల శ్రేయస్సుకై కూర్చు పథకములకు
కార్యరూపము కల్పించి ఘనత నొందు
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 76

ఏ మతంబును కోరదు హింస ప్రజకు
కాటునకు కాటె మందని కలలు గనకు
సంఘ విద్రోహచర్యల సంస్కరించు
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 77

దారి తప్పిన వారిని దరిని జేర్చి
ధర్మమార్గము నందుంచు ధార్మికులకు
కోరకుండగనే గల్గు కోట్ల ఫలము
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 78

ఉన్న తప్పును గుర్తించు టుత్తమంబు
మించి గొంతును విప్పుట మిడిసిపాటు
బదులు చెప్పిన తప్పదు భంగపాటు
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 79

పేదలకు విద్య నేర్పించు ప్రీతి బడసి
సంఘ సేవల పాల్గొని సాయపడుచు
ఇహము పరమున పొందుము నిష్టగతులు
వేదులాన్వయు పలుకు సమ్మోదమొలుకు 80

# పూరి జగన్నాథ స్వామి వైభవం



డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ

పూరి జగన్నాథుని రథయాత్ర తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమైనది.కాని ఆ స్వామికి సంబంధించిన పురాణగాథ సంపూర్ణంగా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

స్కాందపురాణాంతర్గతమైన జగన్నాథ క్షేత్ర మాహాత్మ్యాన్ని యథామూలంగా, సరళ, వ్యావహారిక భాషలో అనువదించి మన పాఠకులకు ప్రతి నెల అందిస్తున్నాము. చదవండి, చదివించి మోక్షాన్ని పొందండి.

\- సంపాదకురాలు

29 వ అధ్యాయం

జైమిని ఋషి సంవాదంము

( పుష్య స్నాన ఫలం )

బ్రహ్మ లోకరక్షణార్థం నరసింహస్వామిని ఉపాసించాడు. నరసింహస్వామి తనరూపాన్ని ఉపసంహరించాడు. నాలుగు రూపాలలో సింహాసనంపై కూర్చున్నాడు. బ్రహ్మ ద్వాదశాక్షరీ మంత్రంతో బలభద్రుని ఉపాసించాడు. పురుష సూక్తంతో నారాయణుని, దేవిని, ద్వాదశాక్షరీమంత్రంతో సుదర్శనచక్రాన్ని ఆరాధించారు. 'దేవదేవుడా! ఈ ఇంద్రద్యుమ్నుడు వేయి జన్మల నుండి ఉపాసించగా నేటికి నిన్ను చూడగలిగాడు. నీ సాయుజ్యాన్ని పొందగలడు. అయినా భక్తితో నిన్ను అర్చించాలని అనుకుంటున్నాడు. నిన్ను ఉపాసించే విధానం ఉపదేశించు' అని బ్రహ్మ ప్రార్థించాడు.

"రాజా! నీ నిష్కామ భక్తిని మెచ్చుకున్నాను. నాయందు నీ భక్తి స్థిరంగా ఉండునట్లు అనుగ్రహిస్తున్నాను. కోట్లకోలది ధనాన్ని వెచ్చించి భవనాన్ని నిర్మించావు. ఒకవేళ ఈ భవనం నశించినా, నేను ఇక్కడే ఉంటాను. నీకీర్తి స్థిరంగా ఉంటుంది.

బ్రహ్మకు ద్వితీయ పరార్ధంలో స్వాయంభువ మనువు యొక్క రెండవ మహాయుగంలో కృతయుగంలో, జ్యేష్ఠమాసం, దశమి తిథిరోజున నేను అవతరించాను. ఈ రోజున మహాస్నానవిధి చేసి, అభిషేకం చేయాలి. అర్చామూర్తులకు అన్ని ఉపచారాలు చేయాలి. ఈవిధంగా చేసినట్లయితే కోటిజన్మల పాపాలు



నశిస్తాయి. తీర్థ యాత్రలు చేసిన ఫలితం కలుగుతుంది.ఆ సమయంలో నన్ను చూసినా అదే ఫలితం కలుగుతుంది.

ఇక్కడ ఉన్న మర్రిచెట్టుకి ఉత్తర దిక్కున ఒక బావి ఉంది. ఆ బావిలో అన్ని తీర్థాల జలం ఉన్నాయి. ప్రస్తుతం ఆ బావి కప్పబడి ఉంది. ఆ బావిని శుభ్రపరచి ఆ నీటితో అభిషేకం చేయాలి. ఈశాన్య దిక్కులో బలమయిన మంచాన్ని ఏర్పాటు చేయాలి. ఆ మంచంపై బలరామ, సుభద్రలను, నన్ను ఉంచి, స్నానం చేయించాలి. ఈ సమయంలో నన్ను చూసిన వారికి కోరుకున్న లోకం లభిస్తుంది. పదిహేను రోజులు అక్కడే ఉంచాలి. ఆ సమయంలో ఎవరు నన్ను చూడకూడదు. జ్యేష్ఠ స్నానం చేసినవారికి ముక్తి లభిస్తుంది. ఈ ఉత్సవాన్ని గుడించ అని పిలుస్తారు. ఈపేరు తలచినా పుణ్యం కలుగుతుంది. మాఘ పంచమి,చైత్ర శుక్ల అష్టమి రోజున ఈ ఉత్సవాన్ని నిర్వహించాలి.

ఆషాఢమాసం, పుష్యమి నక్షత్రం ఉన్నరోజున ఈ ఉత్సవాన్ని నిర్వహించాలి. ఆ రోజున నన్ను, బలరాముని, సుభద్రను రథంపై ఉంచి ఉత్సవాన్ని నిర్వహించాలి. వేయిమంది బ్రాహ్మణులను పూజించాలి. అశ్వమేధయాగం చేసిన ప్రదేశంలోనే ఈ ఉత్సవాన్ని నిర్వహించాలి. నీలాద్రి పర్వతంపై నీవు నిర్మించి భవనం నాకు ఎంత ప్రీతికరమైనదో, అదేవిధంగా నీవు యాగాన్ని నిర్వహించిన ఈ ప్రదేశంకూడా నాకు చాల ఇష్టమైనది.

నేను చాలకాలంనుండి ఇక్కడే ఉన్నాను. బ్రహ్మ నన్ను ప్రతిష్ఠించాడు. ఇక్కడ తొమ్మిది రోజులు ఉంటాను. ఇక్కడ ఒక సరస్సు ఉంది. ఆసరస్సులోకి అన్ని తీర్థాలలోని జలాలు ఉన్నాయి. ఈ సరస్సు దగ్గర ఏడు రోజులు ఉంటాను. ఆసమయంలో నన్ను చూసిన వారికి పునర్జన్మ ఉండదు. తొమ్మిదవ రోజున తిరిగి వస్తాను. **( 1 - 5 )**




ఫాల్గుణ మాసంలో దక్షిణ ముఖంగా ఉయ్యాల ఊగుచున్న నన్ను చూసినవారికి ముక్తి కలుగుతుంది. అశ్వమేధ యాగంచేసిన ఫలితం కలుగుతుంది. చైత్రశుద్ధ త్రయోదశిరోజున కర్మప్రపూరణ చేయాలి'. చతుర్దశి రోజున దమనాలతో పూజించాలి. ఈవిధంగా చేస్తే పాపాలు నశిస్తాయి. ( 6- 48)

వైశాఖ మాసంలో శుక్ల తదియ రోజున స్వామికి గంధం పూయాలి. పూజించిన వారికి ధర్మాది చతుర్వర్గ ముల పలితం కలుగుతుంది" అని జగన్నాధుడు ఇంద్రద్యుమ్నునికి చెప్పాడు. చతుర్ముఖా! నీకు ఆనందం కలగడానికి ఈవిధంగా చేసాను. మన ఇద్దరికి భేదము లేదు. నీలమాధవుని రూపంలో ఉన్నప్పుడు నీవు కొరిన కోరికను ఇప్పుడు తీర్చాను. ఇక్కడ నన్ను చూసిన వారికి, అర్చించినవారికి మోక్షం లభిస్తుంది.రాజుకు సాయుజ్యం లభిస్తుంది.

నీవు సత్యలోకానికి వెళ్లు. దేవతలు స్వర్గానికి వెడతారు. నేను ఇక్కడే ఉంటాను" అని జగన్నాధుడు ఆజ్ఞాపించగా బ్రహ్మాది దేవతలు నమస్కరించి, తమ తమ ప్రదేశాలకు బయలుదేరారు.

దారురూపంలో ఉన్న స్వామి మట్లాడడం మానేసాడు."రాజా! నీవు ఇక్కడే ఉండి స్వామి చెప్పినఉత్సవాలు నిర్వహించు" అని బ్రహ్మ అన్నాడు. నారదుడు, శ్రీనిధి అక్కడే ఉండి ఉత్సవాలు నిర్వహించారు.( 49-63

స్కాందపురాణంలోని వైష్ణవ ఖండంలోని పురుషోత్త మ క్షేత్ర వైభవంలోని జైమిని ఋషి సంవాదం అను ఇరవై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

(ఇంకా వుంది)

# సప్త మోక్ష నగరాలు



కొత్త రామానందం

జీవితం ---- ముఖ్యంగా మానవ జీవితం గొప్పది. అమూల్య మైనది. ఆధ్యాత్మిక లో చెప్పాలంటే దుర్లభమైనది. కేవలం లౌకిక జీవితాన్ని ఆరాధించే వారి సంగతి పక్కనుంచితే భగవంతుడే పర-మావధిగా ఆయనను పొందేందుకే మానవ జీవితం అనే స్పృహ కలిగి, ఆ గమ్యానికే దృఢ చిత్తంతో సమాయత్తమైన వారికి జీవితం అపురూపమై నది. మానవ జన్మ ఓ దివ్య వరంగా లభించింది. దీనిని దుర్వినియోగం చేసుకోకూడదంటారు మన పెద్దలు. జ్ఞానం లేకుండా ముక్తి లక్తి భించదు. అందుకే మహాపురుషులను ఆశ్రయించి, ఆత్మ --పరమాత్మ జ్ఞానం పొందాలి. ధర్మార్థ కామమోక్షాన్ని విడిచి మధ్య ఉన్న అర్థ కామాల వెంట నేటి మనిషి పరుగులు చేస్తు న్నారు. పరమాత్మ పట్ల చిత్తం అంటే మనసును లగ్నం చేయాలి. మన మనసు ప్రవర్తనను నిరోధించడమే యోగం.

ఎన్ని ఒడుడుకులు ఎదురైనా పదిలంగా బతకాలని ప్రతి జీవి తాపత్రయపడుతుంది. అందులో ప్రమా-దరహితంగా, ప్రమోద భరితంగా సాగాలనే కాంక్ష అంతర్లీనమై ఉంటుంది. జటిల సమస్యలు ఎదురైన-ప్పుడు ఏమైనా మహిమాన్విత శక్తి తనకు సహకరించాలని ఆశించడం సహజం. భగవంతుని అనుగ్ర-హం పొంది, సమస్యలను అధిగమించగల శక్తి పొందాలనే ప్రయత్నమే --- భక్తి మార్గం. భగవంతుడు అపార కరుణా సముద్రుడు. దయాళుడు. ఆయన మానవునికి సద్బుద్ధినిచ్చి సన్మార్గంలో నడిపిస్తాడు. అందరికీ ప్రేరణ ఇస్తాడు. ఆయన ప్రేరణ జగతి జాగృతికి ఆధారం. భవ బంధాలనుండి విముక్తి చేయ-డానికి ఎన్నెన్నో మార్గాలు చూపాడు. ఎన్నో దివ్య ధామాలను సృష్టించాడు. వేదాలు పుట్టిన ఈ పవిత్ర భూమిపై ముక్తి ధామాలుగా సప్త నగరాలు ఉన్నాయి. అందు పరమాత్మ అనేక అనేక అవతారాలుగా ఉద్భవించి దుష్ట శిక్షణలు గావించి తన మహిమలతో కృపాదృష్టితో కాపాడుతున్నాడు, మరియు నూ-తనోత్సాహాన్ని నింపుతున్నాడు.. "అయోధ్యా, మధురా మాయా, కాశీ కంచి అవంతికాపురి ద్వారవతి చైవ సప్తైతే మోక్ష దాయకా" భారత దేశంలో అనేక దివ్య క్షేత్రాలు ఉన్నాయి. అయితే సప్త మోక్ష నగరాలు మోక్ష ధామాలుగా ప్రసిద్ధి గాంచి మనందరకూ సుఖ శాంతులు, విజయ కాంతులు ప్రసాదిస్తు న్నాయి. అం-దువల్ల మనకు ఆధ్యాత్మిక చైతన్యం విరాజమానమై దైవం పట్ల భక్తి ప్రపత్తి త్తులు పెరిగి ఆత్మ విచారణ చేయగలుగుతున్నాము. ధర్మ బద్ధమైన జీవనాన్ని ఎంపిక చేసుకుని పుణ్య క్షేత్రాలను సందర్శిస్తూ ముక్తి కోసం ప్రయత్నించడం మన ధ్యేయంగా చేసుకోవాలి. ముఖ్యంగా జీవిత కాలంలో సప్త మోక్ష ధామాలను దర్శించి పునీతులమవ్వాలి. భగవంతుడు భక్తుని నుండి కోరుకునేది కూడా అదే.

ఆసేతు హిమాలయ పర్యంతం వ్యాపించిన మన భారతావనిలో ఎన్నో జాతులు, తెగల ప్రజలు, భాషలు ఉన్నా మొత్తం జాతినంతటినీ సమైక్య పరచి ముందుకు నడిపిస్తోంది మన సనాతన సంస్కృతి. అట్టి సంస్కృతికి ప్రతిరూపాలు మన పుణ్య క్షేత్రాలు, తీర్థాలు. వాటిలో అనాదికాలం నుంచి విఖ్యాతి చెంది భక్తులకు మోక్షదాయికాలుగా ఏడు పుణ్య క్షేత్రాలు అత్యంత ప్రాముఖ్యత పొందాయి.

**అవి అయోధ్య, మధుర, మాయ (నేటి హరిద్వార్), కాశీ, కంచి, అవంతిక(నేటి ఉజ్జ-యిని ) మరియు ద్వారక.**

# కాశీ మహానగరం

వారాహి అమ్మవారి గుడి

ఈ దేవత రాత్రంతా నగర సంచారం చేసి, అందరికి రక్షణ కలిగించి, తెల్లవారక ముందే గుడికి చేరుకుంటుం-ది. ఉదయం ఆరు గంటలకు ఆమెకు ఏకాంతంగా గంగా హా-రతినిచ్చిన పిమ్మట భక్తుల దర్శ-నార్థం ఎనిమిది గంటల వరకు గుడిని తెరిచి ఉంచుతారు. అమ్మవారి విగ్రహం నేలమాళి-గలో ఉంటుంది. అయితే ఆమె ఉగ్ర రూపంలో ఉండుటచే భక్తులను నేరుగా చూడని-వ్వరు. మనం పైనుండి చెక్క-నేల లోని రెండు నలుచదరపు కన్నాల ద్వారా దర్శనం చేసు-కోవాలి. ఒక రంధ్రం నుంచి అమ్మవారి పాదాలు దర్శించు-కున్న పిదప రెండవ రంధ్రం ద్వారా ఆమె శిరస్సు, కిరీటం, ముఖం లోని కొన్ని భాగాలు కని-పిస్తాయి. యాత్రికులకు ఇది ఒక వింత అనుభవం. అద్భుతంగా ఉంటుంది అమ్మవారి దర్శనం. అమ్మవారి పూజారి ఒక్కడే అమ్మవారి పూజలు నిర్వహిస్తా-డు.

కేదారేశ్వరస్వామి ఆలయం:

గంగానది తీరంలోని ముఖ్య-మైన కేదార్ ఘాట్ అనుకుని ఉన్న ఆలయం - కేదారేశ్వర-స్వామి ఆలయం. పెద్దలింగం నేలబారుగా ఉంటుంది. భక్తు-లందరూ లింగాన్ని తాకవచ్చు. అభిషేకము చేసుకోవచ్చు.






స్కాంద పురాణం ప్రకారం, బహు జన్మలలోని పాపాలు కేదారేశ్వరుని స్మరణతో తొలుగుతాయట. పూర్వం ఒక బ్రాహ్మణుడు హిరణ్య గర్భాచార్యుల వలన పాశుపత దీక్షను పొంది కేదారేశ్వరుని లింగాన్ని సేవించి ముక్తుడయ్యాడట. ఈ ఆలయం ఆంధ్రాశ్రమం దగ్గరలో ఉంటుంది. ఈ ఆలయానికి అతి చేరువలో హరిశ్చంద్ర ఘాట్ లో విద్యుత్ శ్మశాన వాటిక ఉంది. కేదార్ ఘాట్ లో భక్తుల రద్దీ అత్యధికంగా కార్తీకమాసంలో కానవస్తుంది.

గంగా హారతి

కాశీ క్షేత్రంలో ముఖ్యంగా దశాశ్వమేధఘాట్ తీరంవద్దసాయంత్రం ఏడు గంటలకు, అక్కడ ఏర్పాటు చేసిన బల్లల వేదిక పై ప్రత్యేక దుస్తులు ధరించిన ఎనిమిది మంది పురుషులు భగవత్ కీర్తన చేస్తూ ధూప దీప సహిత లయబద్ధంగా నాట్యం చేస్తూ గంగా నదికి హారతినిస్తారు. వేలాదిమంది భక్తులు ఘాట్ లోని మెట్లపై కూర్చొని ఈ హారతి కార్యక్రమం ఆసాంతం తిలకిస్తారు. సుమారు 45 నిముషాలు మిర్వహించబడే ఈ హారతిని తిలకించటానికి విదేశీయులు కూడా వస్తారు. కొంతమంది గంగా నదిలో పడవలు, లాంచీలపై నుండి చూడటం ఒక ఆనవాయితీగా వస్తుంది. భక్తులు హారతి అనంతరం పూలతో కూడిన ఆకు దొన్నెలో దీపాన్ని వెలిగించి గంగా నదిలో వదిలిపెడతాడు. ఇవి నీటిలో పారుతూ నక్షత్రాలలాగా కానవస్తాయి. గంగా హారతి గంగానదిలో చాలా ఘట్టాలలో నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణమి నాటి ఉత్సవాలలో నిర్వహించే హారతిలో దాదాపు 30 మంది అర్చకులు పాల్గొని లయబద్ధంగా గంగాహారతిని ఇస్తారు. అట్టి హారతిని చూసినవారు తమ జన్మ ధన్యమైనట్టుగా భావిస్తారు.

వ్యాస కాశీ దర్శనం

గంగానది ఆవలి వైపు ఉన్న వ్యాసకాశీని గురించి కాశీఖండం లో పూర్తి వివరణ ఉంది. వ్యాస మహర్షి దీక్షను సవీకరిస్తూ, పురాణ ప్రవచనాలు చేస్తూ, శివారాధన చేస్తూ కాశీలో నివసించసాగాడు. ఒకరోజు శివునికి అతని మనోనిబ్బరాన్ని పరీక్షించాలన్న తలంపు కలిగింది. ఈ విషయాన్ని విశాలాక్షి అమ్మవారికి చెప్పి, వ్యాసునికి ఏ ఇంట్లోనూ భిక్ష దొరకకుండా చేయమని చెప్పాడు. ఫలితంగా వ్యాసునికి, అతని శిష్యులకు భిక్ష దొరకలేదు. దాంతో ఆరోజు వారు పస్తులున్నారు.




వ్యాసునికి కోపమొచ్చింది. కోపంతో ఊగిపోయిన వ్యాసుడు భిక్షాపాత్రను వీధి మధ్యలో పగలగొట్టి, 'ఈ కాశీపట్టణంలోని వారికి ధనమదం, విద్యామదం, మోక్షమదం తలకు పట్టి ముదిరింది. ఈ మూడు మదాలు దిగేందుకు వీళ్లంతా మూడు తరాలపాటు నిరుపేదలే, నిరక్షరకుక్షులై, ముక్తిలక్ష్మికి దూరమవుతారు' అని శపించాలని అనుకున్న సమయంలో ఒక విశాలాక్షి అమ్మవారు, ఒక ముసలి ముత్తయిదువు వేషంలో ఒక ఇంట్లోంచి బయటకు వచ్చి, తలుపు తెరచి, వ్యాసుని, అతని శిష్యులను భోజనానికి పిలిచింది. అందరికి భోజనం వడ్డించింది. ఆమె భర్త వారితో పాటు సహపంక్తి భోజనాలు చేశాడు.

భోజనానంతరం ఆ ముసలి ఇల్లాలు, విశాలాక్షిగా మారి, వ్యాసునితో 'ఈ నగరవాసులను శపించేందుకు పూనుకున్నావు. మోక్షస్థానమయిన వారణాశిని ఎవడు అన్యాయంగా తలుస్తాడో వాడు రుద్రపిశాచ మవుతాడు' అని పలికి శివుని వంక చూసింది. శివుడు, 'యితడు కాశీ నగరంలో ఉండేందుకు యోగ్యుడు కాడని, వెళ్లిపొమ్మని' చెప్పాడు. విషయాన్ని గ్రహించిన వ్యాసుడు ఆదిదంపతుల కాళ్లపై పడి పరిహారాన్ని వేడుకోగా, కాశీనగరానికి ఐదు క్రోసుల అవతల నివశిస్తూ శుక్ల, కృష్ణాష్టములు, మాస శివరాత్రిలలో మాత్రమే కాశీ ప్రవేశానికి అర్హుడని వ్యాసునికి చెప్పి విశాలాక్షితో సహా అంతర్ధానమయ్యారు. ఇదీ వ్యాసకాశీ వృత్తాంతం.

కాశీలో చూడాల్సిన ముఖ్య ఆలయాలు:

కాశీ చుట్టుప్రక్కల ప్రాంతాలలో దాదాపు 1000 ఆలయాలు ఉన్నట్టు చెప్పబడుతుంది. అందులో ప్రసిద్ధి చెందిన ఆలయాలను కొన్నింటిని యాత్రికులు ఎంచుకుంటారు.

1. దుర్గ గుడి

కాశీకి 8 కి.మీ. దూరంలో ఉంది దుర్గాదేవి ఆలయం. ఈ ఆలయం తులసీ మానస దేవాలయమునకు అతి చేరువలో ఉంది. నగర శైలిలో ఉన్న ఈ దేవాలయం పంచభూతాలను తెలియజేసే ఐదు దేవాలయాల సముదాయంగా పరిగణింపబడుతున్నది. గుడికి ఆనుకునే ఉన్న ఒక పెద్ద కోనేరును కూడా చూడవచ్చును.

(ఇంకా వుంది)

# నూటపదహార్లు కందాల్లో సుందరకాండ



పాలెపు బుచ్చిరాజు

## మనవి

వాల్మీకి రామాయణం మహోత్కృష్టమైన కావ్యం. ఎవరె న్నిసార్లు రాసినా ఇంతకంటే ఎక్కువగా ఏం చెప్పగలరు? యావద్భారత దేశంలో ఎన్నో భాషల్లో ఎందరో మహానుభావులు రచించి, చదివి, విని ధన్యులయ్యారు. ఉత్తర భారత దేశంలో గోస్వామి తులసీదాసు రచించిన "రామచరితమానస్" కి ఉన్న ప్రాచుర్యం మరి దేనికీ లేదు. అఖండ రామాయణ పారాయణం, సుందర కాండ పారాయణం, హనుమాన్ చాలీసా ప్రతి రోజూ ఎక్కడో ఒక దగ్గర వినిపిస్తూనే ఉంటాయి. తెలుగులో కూడా వెయ్యేళ్ళుగా వేలాది భక్తులు రామాయణాన్ని రాసి, చదివి, విని తరించారు.

రామాయణంలో రాముడి తరవాత విశిష్టమైన పాత్ర హనుమది. స్వామి భక్తికి, కార్య దీక్షకి, బుద్ధికుశలతకి కొలమానంగా చిత్రించాడు వాల్మీకి. అసలు రామాయణంలో సుందర కాండ ప్రత్యేకంగా హనుమ కోసమే సృష్టించ బడింది అనిపిస్తుంది. సీతాన్వేషణలో హనుమ చేసిన అద్భుత కార్యాలకి అబ్బురపడి శ్రీరాముడు "నువ్వు నా తమ్ముడు భరతుని వంటి వాడవ"ని ఆప్యాయంగా కౌగలించుకున్నాడు. భక్తి తత్వానికి ఉదాహరణగా రచించ బడింది కనుకనే సుందర కాండ ప్రత్యేకంగా పారాయణకి నోచుకుంది.

నాటి రామదాసు, త్యాగరాజు నుంచి, నేటి ఎం. ఎస్. రామారావుగారి వరకు ఎందరో మహానుభావులు శ్రీరామ హనుమలను కీర్తించడం ద్వారా ధన్యులయ్యారు.

వారిని స్ఫూర్తిగా తీసుకుని 'వంద కందాల్లో సుందర కాండ' రాద్దామనే ప్రయత్నం చేశాను. 'అష్టోత్తర శతం' దాటినా హనుమంతుని తోకలా పెరుగుతూ పోయింది. ఆఖరికి 'నూటపదహార్లు' తో పూర్తి చేయ గలిగాను. చదువరులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

ఆఖర్న అనుబంధంగా "పురజన గీత" గా పద్దెనిమిది కందాలు చేర్చాను. పట్టాభిషేకం తరవాత శ్రీరాముడు తమ్ముల్ని, మంత్రుల్ని, సామంతుల్ని, సైన్యాన్ని ఉద్దేశంచి ఎవరెలా మసలుకోవాలో మాట్లాడాక, పుర ప్రజల్ని కూడా పిలిపించి వారికి భక్తి తత్వం బోధిస్తాడు. ఆ కారణంగానే దీనికి 'పురజన గీత' అని పేరు. తులసీ రామాయణం ఆధారంగా రాసిన పద్యాలు.

బరోడా పాలెపు బుచ్చిరాజు

57) కాంచితి సీతను గాంచితి
ఎంచగ సీతయె మరియొక రెవర్త యుండున్
అంచును మారుతి వెంటనె
కొంచెము సంశయము కలిగి కూర్చుని తలచెన్

57.అది చూడగానే మొట్టమొదటి సారిగా “హమ్మయ్య! సీతమ్మవారు కనిపించారు. ఆ బంగారు బొమ్మ సీత గాక మరెవరు?“ అనుకుని ఆనందించాడు. కాని, అంతలోనే అనుమానం వచ్చి, కొంచెం జాగ్రత్తగా ఆలోచించాడు.

58) పతినెడ బాసిన సతియీా
గతి నిశ్చింతగ పడుకొన గలదే చూడన్
మతిపో యెనేమి నాకని
వెతలో మునిగిన యబలను వెదుకగ సాగెన్

58. “అంతా నా భ్రమ కాకపోతే, రాముడు లేని సీత ఇంత నిశ్చింతగా ఎలా నిద్ర పోగలుగుతుంది? నాకు మతి-పోయింది. ఇలా కాదు. శోకంలో మునిగిపోయి ఉన్న ఒక ఆబల కనిపిస్తే ఆమె సీత అయి ఉండవచ్చు.” అనుకు-న్నాడు. అటువంటి స్త్రీకోసం వెదక సాగాడు.

59) లంకను జల్లెడ పట్టితి
పంకజ నయనాంబ సీత పరిచితి లేదే
ఇంకను పరికించెదనే
వంకను దాచెనొ దనుజుడు వాస్తవ మెరుగన్

59. లంకా నగరంలో ఉన్న వీధులన్నీ జల్లెడ పట్టి వెదకినా అటువంటి స్త్రీ కనిపించలేదు. ఈ దుష్టుడు ఆమెను ఎక్కడో రహస్యంగా బంధించి ఉంటాడు. ఇంకా మూల మూలలా వెదకాలి . అని నిశ్చయించుకున్నాడు.

60) భవనములు వీడి వనముల
వివరముగ వెదికెద నేను విశ్వాసముతోన్
ఎవడెది రించ గలుగునా
యవతార పురుషుడు రాము డండగ యుండన్

60.ఇది పని కాదు. ఈ గొప్ప గొప్ప భవనాలలో ఆమెను దాచి పెట్టి ఉంచడం ఆ దుర్మార్గుడికి ఇష్టం ఉండదు. ఎక్కడో వనాంతరాల్లో ఏ చెట్టుకో కట్టి పడేసి ఉంటాడు అనుకుని, ఉద్యానవనాల్లో వెదకడం మొదలు పెట్టాడు. నా స్వామి శ్రీరాముడి దయవల్ల నేనామెను చూడ గలుగుతాను అని ఒక సారి మనసులో రాముని తల్చుకున్నాడు.

61) తిరుగుచు నశోక వనమున
తరుశాఖలనెక్కి దిగుచు తానగు పడకన్
పరికించగ నొక పట్టున
అరుగుండెను దాని పైన ఆసనముండెన్

61. అలా తిరుగుతూ చెట్ల కొమ్మల మీదినుంచి ఎవరికీ కనిపించకుండా అశోకవనంలో ప్రవేశించాడు. అక్కడ ఒక చెట్టు క్రింద చిన్న అరుగు మీద కూర్చుని కనిపించింది సీత.

62) అక్కడ సీతను జూచెను
రక్కసి వనితల నడుమను రక్షణ కొరకై
యెక్కడ బోగల దానను
చిక్కితినీ యసురులకని చింతిలు చుండెన్

62. ఆమె చుట్టూ రాక్షస స్త్రీలు గుమిగూడి ఉన్నారు. ఈ దుర్మార్గులకి నేనిలా దొరికి పోయాను. ఏం చేయగలను? అని బాధ పడుతోంది.

63) మాసిన వసనము గట్టెను
ఆసగ రాముని తలచెను యాతన పడుచున్
నీసరి యెవ్వరు నాథా
వేసారితి నెదురు చూచి వేగమె రమ్మా!

63. ఆమె మాసిన బట్టలు కట్టుకుని ఉంది. రాముని తలుచుకుని బాధతో, 'స్వామీ!నీ కంటే గొప్ప వీరులెవరు? నాకీ చేర త్వరగా విదిపించు.' అని ప్రార్థిస్తోంది.

64) అనివగచు సీతను దనుజ
వనితలు దశకంఠు బొగడి వరియించంగా
కనమెందు నట్టి వీరుని
విను! చేగొను ప్రభువు నంచు వేధించిరిగా

64. ఈ లోగా ఆ రాక్షస స్త్రీలు "నువ్వు మా రాజు రావణుడిని వరించు. ఆయన మహా వీరుడు. నీకు గత్యంతరం లేదు." అని వేధిస్తున్నారు.

(సశేషము)

# గ్రీసు దేశపు పురాణ గాథలు



## వేమూరి వేంకటేశ్వరరావు

**"Knowledge is acquired when we succeed in fitting a new experience into the system of concepts based upon our old experiences. Understanding comes when we liberate ourselves from the old and so make possible a direct, unmediated contact with the new, the mystery, moment by moment, of our existence."**
**Aldus Huxley. "Knowledge and Understanding"**

## ముందు మాట

నేను ఈ  వ్యాసాలు రాయడానికి ప్రేరణ కారణం ఒక విమాన ప్రయాణం. భారత దేశం వెళుతూ, శేన్ ప్రాన్సిస్కో లో  ఉదయం 8 గంటలకి బయలుదేరి, నూ అర్క్ చేరునేసరికి సాయంత్రం అయిదు అయింది. పరుగుబాట మీదకి దిగడానికి విమానం సంసిద్ధం అవుతూ ఉండగా, "మనం దిగబోయే పరుగుబాట మీద మరొక విమానం ఉంది. కంట్రోలు టవర్ లో ప్రజలు నిద్రపోతున్నట్లు ఉన్నారు. మరో చుట్టు తిరిగి వస్తాను. అరగంట సేపు ఓపిక పట్టండి,"  అని చోదకుడు విమానం జోరు పెంచుతూ పైకి లేచేసరికి ఇహ చేసేది ఏమీ లేకపోవడంతో  నా కుర్చీకి ఎదురుగా  ఉన్న టి.వి. లో ఏదైనా "ఇరవై నిమిషాల కార్యక్రమం" చూద్దామని వెతకడం ఉపక్రమించేను. "అపస్వరం అనే ఏపిల్ పండు కథ" ట. పదిహేను నిముషాలు ట. చూడడం మొదలు పెట్టేను.

పురాతన గ్రీసు దేశపు కథ. ఇంతకు పూర్వం నేనెప్పుడూ ఈ కథ గురించి వినలేదు. ఆసక్తితో చూసేను. గమ్యం చేరుకోగానే గూగుల్ లో వెతికేను. చాల ప్రాచుర్యం ఉన్న కథ. మా అమ్మాయిని అడిగితే, "చిన్నప్పుడు హైస్కూల్ లో చదివేను" అని చెప్పింది. నేను పుస్తకాల పురుగుని అయినా ఈ  కథ నా కళ్ళ పడడానికి ఎనభై ఏళ్ళు పట్టిందంటే ఈ  కథని వినని వాళ్ళు ఇంకా ఎంతమంది ఉంటారో అని-పించింది. ఈ కథ గురించి పరిశోధన చేస్తూ ఉంటే ఆసక్తికరమైన అంశాలు ఎన్నో తెలుసుకున్నాను. వాటన్నిటిని క్రోడీకరించి వ్యాసాలుగా రాసేను.

ఇక్కడ ఉటంకించిన అంశాలన్నిటినీ కేవలం ఒక నఖచిత్రంలా స్పర్శించినా ఇది  పెద్ద గ్రంథం అవుతుంది. అందుకని కొన్ని ముఖ్యమైన అంశాలని మాత్రమే ముచ్చటించేను.

వేమూరి వేంకటేశ్వరరావు
ప్లెజంటన్, కేలిఫోర్నియా

# 10. కస్సాండ్రా కథ

కస్సాండ్రా గ్రీసు దేశపు పురాణ గాథలలో వచ్చే శాపగ్రస్తురాలైన ఒక వ్యక్తి. భవిష్యత్తులో ఏమి జరగబోతోందో చెప్పగలిగే శక్తి ఉన్న వ్యక్తి ఈమె. ఈ శక్తిని ఈమె అపాలో దగ్గర నేర్చుకుంది. కానీ అపాలో ఇచ్చిన శాపం వల్ల ఈమె మాటని ఎవ్వరూ నమ్మరు. అదెంత ప్రమాదానికి దారి తీసిందో ఈ కథలో చూద్దాం.

*********

కస్సాండ్రా (Cassandra) గ్రీసు దేశపు పురాణ గాథలలో వచ్చే ట్రోయ్ నగరపు రాకుమారి. ఈ ఉదంతం ట్రోయ్ సంగ్రామం జరగడానికి ముందు జరిగిన కథ. కస్సాండ్రా ట్రోయ్ నగరాన్ని పాలిస్తున్న రాజు ప్రియం కీ రాణి హెకూబాకీ పుట్టిన కవల పిల్లలలో ఆడ పిల్ల; (ఈమె కవల అన్నదమ్ముడు హెలినస్.) నల్లటి కురులు, కలువ రేకుల లాంటి కళ్ళతో ఎంతో అందంగా ఉండేదని పేరు! అందమైన అమ్మాయిల కోసం అదే పనిగా వేటలో ఉన్న (దరిదాపు ఒలింపియా కొండ మీద ఉన్న దేవతలంతా చేసే పని ఈ రకం వేటే!) అపాలో దృష్టి కస్సాండ్రా మీద పడింది. ప్రేమలో పడ్డాడు. వెంట పడ్డాడు. ప్రేమలో పడ్డ దేవతలని నిరాకరించే మనుష్యులు ఉంటారా? కానీ అదేమి విడ్డూరమో అపాలో అవస్థని చూసి కస్సాండ్రా నవ్వుకుంది; అతని ప్రేమని నిరాకరించింది.

కస్సాండ్రా మనస్సుని ఎలాగో ఒక లాగ గెలవాలనే తపనతో ఆమెకి అపూర్వమైన కానుకని ఇవ్వడానికి ప్రయత్నించేడు అపాలో. అన్నీ ఉన్న రాకుమారికి తను కొత్తగా ఏమి ఇవ్వగలడు? ఆమెకి అందం ఉంది. ఐశ్వర్యం ఉంది. కాని ఆమెకి లేనిది, తన దగ్గర ఉన్నది ఒకటి ఉంది. అది దివ్యదృష్టి - అనగా, భవిష్యత్తులోకి చూడగలిగే శక్తి. ఇంత ఆసక్తికరమైన ప్రేమ బహుమానం ఎదురైనప్పుడు కస్సాండ్రా కాదనలేకపోయింది. ప్రతిఫలం మీద ఆశతో అపాలో తో “నీవు గోకుడు బేరానికి” కస్సాండ్రా ఒప్పుకుంది. తన వంతుగా అపాలో దివ్యదృష్టి ఇచ్చే మంత్రాన్ని కస్సాండ్రాకి ఉపదేశించేడు. మంత్రం నేర్చుకున్న తరువాత అపాలో కి ముట్టవలసిన “పారితోషికం” ఇవ్వకుండా ఎగ్గొట్టింది; అపాలో ఎగబడుతూ చేస్తూన్న పురోగమనాలని కస్సాండ్రా నిరాకరించింది.




ఆత్మాభిమానం దెబ్బ తిన్న అపాలో ఉగ్రుడయాడు. తను కస్సాండ్రాకి నేర్పిన మంత్రాన్ని తిరిగి వెనక్కి తీసుకోలేడు! తను చెయ్యగలిగిందల్లా ఆ మంత్రం వల్ల కస్సాండ్రాకి లాభం లేకుండా చెయ్యడం. అందుకని “నువ్వు దివ్యదృష్టితో చూసి చెప్పగలిగే జోశ్యాన్ని ఎవ్వరూ నమ్మరు” అని శపించేడు. చెయ్యగలిగేది ఏమీ లేక కస్సాండ్రా తను నేర్చుకున్న దివ్యదృష్టి మంత్రాన్ని తన కవల అన్నదమ్ముడు హెలినస్

కి ఉపదేశించింది. (కచ-దేవయాని కథ ఇలాగే నడుస్తుంది!)


******

కస్సాండ్రా చాలా సందర్భాలలో జోశ్యం చెప్పింది; కాని ఎవ్వరూ నమ్మలేదు. అదే విషయాన్ని హెలినస్ చెబితే నమ్మేవారు! ఒక సారి కస్సాండ్రా తన దివ్యదృష్టితో చూసి పేరిస్ "తప్పిపోయిన" తన అన్నదమ్ముడే అని గుర్తించింది. పేరిస్ స్పార్టా రాణీ హెలెన్ ని దొంగిలించి వివాహం చేసుకుని ట్రోయ్ తీసుకు వస్తాడనిన్నీ, ఆ సంఘటన ట్రోయ్ నగరపు విధ్వంసానికి కారణభూతం అవుతుందనిన్నీ, కనుక పేరిస్ ని స్పార్టా వెళ్ళవద్దని బ్రతిమాలుతుంది. ఎవ్వరూ వినిపించుకోరు. ట్రోయ్ నగరం మీదకి దండెత్తి వచ్చే గ్రీసు దేశపు సేనాధిపతి అగమేమ్నాన్ యుద్ధంలో చనిపోతాడని జోశ్యం చెబుతుంది. ఎవ్వరూ పట్టించుకోరు. తను కూడా ఆ యుద్ధంలో చచ్చిపోతానని చెబుతుంది. అంతా "పిచ్చి వాగుడు" అని పెడచెవిని పెడతారు. చిట్టచివరికి గ్రీకులు రణరంగంలో వదలిపెట్టి వెళ్ళిన కర్రగుర్రం ప్రమాదానికి దారి తీస్తుంది, దానిని లోపలికి తీసుకురావద్దని కస్సాండ్రా హెచ్చరిస్తే




ఎవ్వరూ వినరు.

ఈ రోజుల్లో అయితే కస్సాండ్రా లాంటి వ్యక్తిని "శకున పక్షి" అని గేలి చేసి ఉండేవారు. మనకి




అవగాహనలో లేని ఏదైనా శక్తివంతమైన ప్రభావం వల్ల మనకి ఏదో కీడు కలగబోతోందని జోస్యం చెప్పేమనుకొండి. ఉదాహరణకి "పర్యావరణం వెచ్చబడడం వల్ల పల్లపు ప్రాంతాలు ముంపుకి గురవుతాయి" అని ఒక శాస్త్రవేత్త జోశ్యం చెప్పేడనుకొండి.

మనకి వెంటనే నమ్మబుద్ధి కాదు. రాబోయే ప్రమాదం నుండి తప్పించుకుందికి కానీ, ఆ ప్రమాదం వల్ల కలిగే హానిని తగ్గించడానికి కానీ వ్యయ ప్రయాసలు, కాలయాపన కావచ్చు. మన రాజకీయ నాయకులకి రాబోయే ఎన్నికల మీద ఉన్న దృష్టి ఎప్పుడో పాతిక సంవత్సరాల తరువాత రాబోయే ముంపు మీద ఉండదు. ఇటువంటి సందర్భాలలో శాస్త్రవేత్తలు చెప్పే జోశ్యానికి కస్సాండ్రా చెప్పిన జోశ్యానికి పట్టిన గతే పడుతుంది.

ఆధారం:

**Carl Sagan, Croesus and Cassandra, Chapter 9 in Billions & Billions, Random House, New York, NY 1997.**

(ఇంకా వుంది)

# ప్రేమంటే ఇంతే



ఇంద్రగంటి వేంకట సుబ్బారావు

(గతసంచికతరువాయి)

కాస్సేపు పోయిన తరువాత నేను, రుక్మిణి కారులో బయలుదేరాము. మా ఫ్రెండ్స్, రుక్మిణి ఫ్రెండ్స్, అవినాశ్, పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు అందరూ కారు దగ్గరకి వచ్చి..."మోహన్, రుక్మిణి మేమంతా శుభవార్త కోసం ఎదురు చూస్తూ వుంటాము, బెస్ట్ ఆఫ్ లక్" అని చెప్పారు.

వోల్గా రెస్టారెంట్‌కి వెళ్ళాక "రుక్మిణిగారు నా పేరు కృష్ణమోహన్, నేను మహేంద్ర వర్మ ఇక్కడి ఇంజనీరింగ్ కాలేజీలో కలిసి చదువుకున్నాము, తరువాత ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.టెక్. చేసాను" అని నన్ను నేను పరిచయం చేసుకుంటూ వుండగా ... "మీ పేరు కృష్ణమోహన్, కాని అందరు మిమ్మల్ని మోహన్ అని పిలుస్తారు, మీది విశాఖపట్నం, మీరు కేంద్ర ప్రభుత్వ సర్వీస్‌లో సైంటిష్టుగా పని చేస్తున్నారు. మీరు బెంగాల్లో పుట్టారు, బెంగాలీ ప్రభావము మీ భావాలలో, మీ అలవాట్లలో బాగా వుంది..." అని నా బయోడాటా గబ గబా చెబుతూ వుంటే మధ్యలో ఆపి..."ఓహ్! నా బయోడాటా మొత్తం తెలుసుకున్నారన్నమాట! సరే మీరు ఏం తింటారు" అని అడిగాను.

"ఏమండీ దయచేసి నన్ను మీరు అని సంభోదించకండి...టిఫిన్ తిని గంట కూడా కాలేదు, నాకు ఆకలిగా లేదు మీరు తినండి" అంది.

"నాకూ ఆకలిగా లేదు, కానీ ఏమీ తినకుండా మనము కబుర్లు చెప్పుకుంటూ ఇక్కడ కూర్చుంటామంటే హోటల్ వాళ్ళు ఒప్పుకోరు కదా! అందుకని స్వల్పంగా తిందాము, స్వీట్ తిందాము... మీరు కూడా నన్ను మీరు అనకండి, అప్పుడు నేనూ అనను" అన్నాను.

స్వీట్ అనగానే రుక్మిణి మోహం అదోలా పెట్టడం గమనించి ఎంతైనా కోనసీమ పిల్ల కదా అనుకుని "మొదటి సారి కలుసుకున్నాము కదా, ఈ కలయిక మధురంగా వుండాలని స్వీట్ తిందాము అన్నాను, పోనీ నీకు స్వీట్ అంటే ఇష్టం లేకపోతే హాట్ తిందాము, నీకు ఏది ఇష్టమో చెప్పు" అన్నాను.

"నేను స్వీట్స్ చాలా అరుదుగా తింటాను, స్వీట్ హాట్ ఒకొక్క ప్లేట్ మాత్రమే తెప్పించండి చాలు... మిమ్మల్ని నువ్వు అనడానికి నాకు ఇబ్బందిగా వుంది, మీరు అనే పిలుస్తాను" అంది.

"సరే అలాగే" అని సర్వర్‌ని పిలిచి ఒక ప్లేట్ కట్లెట్, ఒక ప్లేట్ గులాబ్ జామ్ తెమ్మని చెప్పి..."- మీ స్వస్థలం అమలాపురమేనా? ప్రస్తుతం ఏం చేస్తున్నావు? మీరు ఎంతమంది అన్నదమ్ములు, అక్కచెళ్ళెళ్ళు? వాళ్ళేం చేస్తున్నా-



రు?" అని అడిగాను.

వాళ్ళ వూరు ముమ్మడివరమని, తను ఎం.ఏ. (సైకాలజి) చదివినట్లు, వాళ్ళ కుటుంబ వివరాలు చెప్పింది. మా కుటుంబ వివరాలు చెప్పి, నా ఉద్యోగ వివరాలు చెబుతూ “నాకు ప్రతి మూడు నుండి ఐదు సంవత్సరాలకి బదిలీలు అవుతూ వుంటాయి, నీకు అది సమ్మతమేనా?’ అని అడిగాను. తనకి ఏమీ అభ్యంతరం లేదంది...ఇలా మా కుటుంబాల గురించి, హాబీస్ గురించి మాట్లాడుకున్నాము.

రుక్మిణితో మాట్లాడినంత సేపు ఆమెని గమనించాను. అందమైన చంద్రబింబం లాంటి ముఖం, చక్కటి కళ్ళు, పొడుగాటి ముక్కు, బంగారు మేని ఛాయ, మాటలలో అమాయకత్వం, మృదువైన మాట, పోస్టుగ్రాడ్యుయేషన్ చేసినా చాలా నిరాడంబరంగా వుంది, ఎక్కడా అహంభావమనేది మచ్చుకి కూడా కనబడలేదు. వీటినన్నింటిని మించి వినయం, విధేయత కలిగివుంది, ఆ కట్టూ బొట్టూ చూడగానే పదహారణాల తెలుగు ఆడపడుచు అంటే ఇలా వుండాలి అనిపించింది. ఆమె ఏ విషయాన్నైనా చాలా విపులంగా, మనసులో అనుకున్నది అనుకున్నట్లుగా, ఖచ్చితముగా నిర్మొహమాటంగా చెబుతుంది. ఆ నిర్మొహమాటంలో ఒక అమాయకత్వం అంతర్లీనమై వుంది. ఆమె మాట్లాడేటప్పుడు కళ్ళు చక్రాల్లా తిప్పుతుంది, అప్పుడు ఇంకా అందంగా కనిపిస్తుంది. తను నిరాడంబరతని ఇష్టపడతానని, నగలు వాటి మీద వ్యామోహం లేదని చెప్పింది. తన నిరాడంబరత, నిర్మొహమాటము, అమాయకత్వం నాకు నచ్చాయి.




కాస్సేపు పిచ్చాపాటి అయిన తరువాత అకస్మాత్తుగా ...“మీరు అన్యధా భావించనంటే నేను ఒక విషయం అడుగుతాను, ఇలా అడగడం పొరపాటైతే మన్నించండి” అంది రుక్మిణి... ఇదేమిటి సడన్‌గా ఇలా అడిగింది అని ఆలోచనలో పడ్డాను. నా సంశయాన్ని చూసి...“పోనీలెండి మీకు అభ్యంతరమైతే అడగను” అంది.

“అబ్బే అదేమీ లేదు నిస్సంకోచంగా అడుగు”

“మిమ్మల్ని పరిచయం చేసిన దగ్గర నుండి గమనిస్తున్నాను, మీరు ఎందుకో హెచ్చరికగా లేరు”

“లేదే, అందరితో కలసి హుషారుగానే వున్నాను కదా”

“ముభావంగా అంటీ అంటనట్టు వున్నారు. మీ మిత్రులంతా మీ చుట్టూ వుండి ఆట పాటలతో సరదాగా కేరింతలు కొడుతూ వుంటే మీరు మాత్రం ఏదో నిర్లిప్తతో, ఏదో పోగొట్టుకున్న వాళ్లలా వున్నారు ఏమైందండీ”

“ఏమీ లేదండి, వంట్లో కాస్త నలతగా వుంది”

“మీ మగవాళ్ళకి అబద్ధం చెప్పడం రాదండి, అది మా ఆడవాళ్ళ పేటెంట్“ అంది నవ్వుతూ

ఆ మాట వినగానే...“ప్రేమనగర్” సినిమాకి వెళ్ళిన రోజు ఇదే మాట నువ్వు కూడా అన్న విషయం గుర్తుకొచ్చి నా ముఖంలో కొంచం మార్పు వచ్చింది. ఆ మార్పు గమనించిన రుక్మిణి...“మీరు అన్యమనస్కంగా వున్నారన్న విషయం నిర్వివాదాంశం. ఇప్పుడు కూడా నేను ‘మీ మగ వాళ్ళకి అబద్ధం చెప్పడం రాదండి’

(ఇంకా వుంది)

# యోగా ద్వారా మధుమేహ(డయాబెటిస్) నియంత్రణ

మధుమేహ వ్యాధితో బాధపడుతున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతున్నది. వ్యాదిగేస్తులు ఈ సమస్యను పెద్దగా అవగాహన చేసుకొకక అశ్రద్ధ చేస్తే చాప క్రింద నీరులా శరీరంలో ఒక్కొక్క అవయవాన్ని దెబ్బతీస్తుంది. ఈ వ్యాధి ఎలా సంక్రమిస్తుందో తెలుసుకుందాం. మనం తినే ఆహారంలో కార్బోహైడ్రేట్లు గ్లూకోజుగా మారి రక్తంలో కలుస్తాయి. రక్తం లోని గ్లూకోజు శరీరంలోని అన్ని అవయవాలకు చేరుతుంది. అక్కడి కణములు గ్లూకోజుని శక్తిగా మార్చుకుంటాయి. అయితే ఈ గ్లూకోజు కణాల్లోకి వెళ్లాలంటే ఇన్సులిన్ అనే హార్మోను యొక్క అవసరం ఉంది. శరీరంలోని ప్యాంక్రియాస్ (Pancreas) అనే గ్రంధి నుండి ఈ ఇన్సులిన్ విడుదల అవుతుంది. అలా కావలసిన ఇన్సులిన్ సరియైన మోతాదులో ఉత్పత్తి అవకపోతే రక్తంలోని గ్లూకోజు రక్తంలోనే ఉండిపోతే మధుమేహం లేదా డయాబెటిస్ లేదా షుగర్ వ్యాధి వచ్చిందని అంటారు.

ఈ వ్యాధి కొంతమందికి వంశపారంపర్యంగా వస్తుందని శాస్త్రజ్ఞులు చెపుతారు. ఇంకా కొంతమందికి ఒత్తిడి, వ్యాయామలోపం, అధిక బరువు, జంక్ ఫుడ్స్ అనగా పిజ్జా, బర్గర్ మైదాతో తయారైన బేకరీ వస్తువులు ఎక్కువ తినటం వల్ల శరీరంలో గ్లూకోజు స్థాయి పెరిగి ఈ వ్యాధి వస్తుంది. ఈ పరిణామాన్ని నివారించకపోతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాలి. ఇక ప్యాంక్రియాస్ చే మరింత ఇన్సులిన్ విడుదల చేయలేని స్థితికి వచ్చేస్తుంది.

ఈ మధుమేహంని నియంత్రించడంలో అశ్రద్ధ వహిస్తే రోగి యొక్క కళ్ళు గుండె, కిడ్నీలు మరియు పాదములు ఎక్కువగా దెబ్బతింటాయి. గ్లూకోజు చిక్కగా మారిపోయి రక్తనాళాలలో పేరుకుపోతుంది. కళ్ళలోని లెన్స్ వద్ద గుండె నాళాలలో మరియు అధికంగా ఉన్న గ్లూకోజుని బయటకు పంపించుటకు కిడ్నీలు అధిక శ్రమకు లోనవుతాయి. అందుచేతనే మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎక్కువ మూత్ర విసర్జన చేస్తారు. ఇక కాళ్లకు దెబ్బలు తగిలితే ఆ వ్యక్తికీ రక్తం ద్వారా ఆక్సిజన్ సరఫరా అవ్వక గాయాలు మానవు. కొన్ని సమయాలలో కాలు కుళ్ళి కుళ్ళిన భాగాన్ని తీసివేయవలసివస్తుంది. ఈ మధుమేహ వ్యాధిగ్రస్తులు చాలామంది నీరసించి సన్నబడిపోతారు. ఇలా ఈ రోగం అన్ని విధాలుగా శరీరాన్ని కృంగదీసి తన వశం చేసుకుంటుంది.

ఈ మధుమేహ వ్యాధిని ఎలా నియంత్రించాలో తెలుసుకుందాం:

1. శరీర ఎత్తుననుసరించి శరీర బరువును ఉంచుకోవాలి. (Body Mass Index )
2. ఆహార నియమాలను అనుసరించడం జంక్ ఫుడ్స్ జోలికి పోకుండటం
3. రోజూ విధిగా 5 నుంచి 6 కి.మీ. నడక/ లేదా యోగా ఆచరణ
4. పీచు అధికంగా వుండే ఆహారాన్ని సేవించడం. పీచు అధికంగా వుండే ఏకైక ఆహారం మెంతి పొత్తు (fenufiber ). మెంతిపొట్టులో మధుమేహ నియంత్రణకు ఉపయోగపడే పీచుపదార్థం చాలా ఉంటుంది.
5. పళ్లరసం బదులు పళ్ళు తినడం

6. అప్పుడప్పుడు కాకరకాయ రసాన్ని త్రాగడం

7. భోజనం రోజు సమయానికి తినడం

8. మన శరీర తత్త్వం బట్టి, షుగర్ స్థాయిని బట్టి వైద్యుని సలహా మేరకు ఆహార నియమాలు పాటించడం, మందులు వేసు-కోవడం



శారీరిక శ్రమ, వ్యాయామం మరియు ఆహారపు మార్పుల-తో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధిని నియంత్రించవచ్చు. ఆనందంగా ఉండవచ్చు.

ప్రాణాయామాలు మరియు ముద్రలు :

1. అనులోమ విలోమము కపా-లభాతి ఆచరించటమే కాక ప్యాంక్రియాస్ ను ఉత్తేజపర-చుటకు ఆక్యుపంక్చర్ ప్రక్రియ (అరచేతి ఉంగరం వేలు క్రింద (ఒక అంగుళం క్రింద) వున్న రేఖ మీద వ్రేలితో నొక్కితే ప్యాంక్రియా-స్ ఉత్తేజితమవుతుంది.

2. ఆసనాలు: మండూకాసనం: ఇది మధుమేహ నియంత్రణలో అతి ముఖ్యమైన ఆసనం

3. వృక్షాసనం

4. గోముఖాసనం

5. బద్ధకోణాసనం

6. అర్థ మశ్చీంద్రాసనం

7. పశ్చిమోత్తానాసనం

8. పవన ముక్తాసనం

ముద్రలు వేయవలసినవి:

అపానముద్ర, ప్రాణ ముద్ర

ఈపైన చెప్పిన విధంగా యోగా ముద్రలు, వ్యాయామం, ఆహార మార్పులు ఆచరిస్తే ఈ రోగగ్ర-స్తులు ఆనందమయ జీవితాన్ని గడపగలుగుతారు. ఆరోగ్యమే మహాభాగ్యం కదా!



# అమ్మ భాష



మత్స్యరాజ విజయలక్ష్మి

అమెరికాలో... మనబడి సచిత్ర వ్యాసం చదివిన తర్వాత నా మనసు కూడా ముప్పైఎనిమిది ఏళ్ళ క్రిందకు వెళ్ళిపోయింది. అప్పటి జ్ఞాపకాలన్నీ కాగితంమీద పెడుతున్నాను.

ఇరవై సంవత్సరాలు భారతదేశాన్ని వదిలి విదేశీ గడ్డపై నివసించిన తెలుగుబిడ్డను నేను. కొత్తదేశం, కొత్త మనుషులు, మన వారెవరూ లేరు. దేశ రాజధానిలో కొన్ని తెలుగు కుటుంబాలు ఉండేవి. కాని మేము పనిచేసే ప్రదేశంలో తెలుగు ఆనవాలే ఉండేది కాదు. ఉత్సాహంగా అక్కడి భాష నేర్చుకున్నాను. భాషా సమస్య తీరింది. అమ్మాయి పుట్టిన తర్వాత అసలు సమస్య ఎదురైంది. ఆరునెలలు వచ్చాక అత్తా, తాత అని ముద్దు ముద్దు తెలుగు మాటలు మాట్లాడితే తల్లిదండ్రులుగా ఎంతో మురిసిపోయాము. అది మూణ్ణాళ్ళ ముచ్చటేనని తేలింది. పాప సంవత్సరన్నర వయస్సులో ఉన్నప్పుడు నేను కూడా ఉద్యోగంలో చేరాను. ఉదయం 7 గంటల నుండి రాత్రి 7 గంటలవరకు ఆయా ఉండేటట్టు ఏర్పాటుచేసుకున్నాము. తెలుగు మాటలు అత్తా, తాతలతో ఆగిపోయాయి. ఉదయం 6 గం॥లకు బయలుదేరి మధ్యాహ్నం 2 గం॥లకు ఇంటికి వచ్చేదాన్ని. పాపతో సమయం గడిపేందుకు, కొత్త మాటలు నేర్పేందుకు మరియు చిన్న చిన్న పాటలు నేర్పేందుకని ఈ సమయం అనుకూలమని భావించిన నాకు చుక్కెదురైంది. పాపనే నాకు కొత్త కొత్త భాషలు నేర్పడం మొదలుపెట్టింది. అమ్మ భాష నేర్పించలేనా అని తల బద్దలు కొట్టుకొనేదాన్ని. తెలుగు తప్ప తనకు వచ్చిన అన్ని భాషలు (ఆంగ్లం, గుజరాతీ, స్వహేలీ) మాట్లాడేది. ఇలా ఆరునెలలు చూసి, మెల్లగా నేర్చుకుంటుందిలే అనుకోని నేను పూర్తి స్థాయి ఉద్యోగంలో చేరిపోయాను. మేమిద్దరం బిడ్డతో తెలుగులోనే మాట్లాడినా ఎందుకు స్పందించడంలేదో బోధపడలేదు. పరిసరాలలో నివసించే పిల్లల నుండి నేర్చుకున్న




పదాలు, భాషనే మొదలు మాట్లాడతారని అర్థమయిపోయింది. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా తెలుగు పద్యాలు, చిట్టి చిలకమ్మా లాంటి పాటలు నేర్పగలిగాను. దాని గజిబిజి భాష నాకే అర్థం అయ్యేది. పుస్సీక్యాట్ కథ చెప్పే, మంకీ కథ చెప్పే అని తెలుగు కథలు చెప్పించుకునేది. బిడ్డకు మూడేళ్ళ వయస్సున్నప్పుడు హైదరాబాదు వచ్చాము.

దాని భాష మా వాళ్ళెవరికీ అర్థం కాదు. అప్పుడు అది నాకో సమస్యైపోయింది. మళ్ళీ రెండవసారి హైదరాబాదు వచ్చినప్పుడు మా వారితో రెండు, మూడు నెలలు ఇక్కడే ఉంటానని చెప్పి తనను తిరిగి వెళ్ళమన్నాను. చిత్రమేమిటంటే ఆ మూడు నెలల్లో తెలుగు పూర్తిస్థాయిలో నేర్చుకుని, ఏ పరభాషా ప్రయోగాలు లేకుండా చక్కగా మాట్లాడసాగింది. నా రెండేళ్ళ ప్రయత్నం, రెండు నెలల్లోనే కన్పించేసరికి నా సంతోషానికి అవధుల్లేవు. మా కుటుంబ సభ్యులు కూడా చిట్టిదాని గడిబిడి భాష నుండి విముక్తులు అయ్యారు. మళ్ళీ తిరుగు ప్రయాణం. ఈసారి ఇంకో దేశం, ఇంకో భాష. కాకపోతే అమ్మ భాష విషయంలో కఠినంగా ఉన్నందున పరభాషను ఇంట్లో మాట్లాడేది కాదు.

కాలక్రమాన మరో ఇద్దరి పిల్లల తల్లినయ్యాను. ఈసారి అమ్మభాషా కష్టాలు లేవు. పెద్దదానికి తెలుగు వచ్చు కనుక. చిన్నదానికి సంవత్సరంలోపే మాటలొచ్చాయి. అది పెద్ద పెద్ద క్లిష్ట వాక్యాలే తప్పుల్లేకుండా మాట్లాడేది. అమ్మ మనసుకు అంతకంటే సంతోషం ఏముంటుంది? రెండేళ్ళ తర్వాత బాబు పుట్టుక. పిల్లలు గల గలా తెలుగులో మాట్లాడుతున్నప్పుడు గర్వంగా ఉండేది. అది మూన్నాళ్ళ ముచ్చట అని అప్పుడు తెలియలేదు. అందరూ పాఠశాలలకు వెళ్ళడం ప్రారంభించిన తర్వాత-

# తెలుగు అక్షరమాల

## ధేశభాషలందు తెలుగు లెస్స

గాని అసలు విషయం బోధపడలేదు. పాఠశాలలో మిత్రులతో మాట్లాడేది ఆంగ్లభాష. ఆ భాషనే ఇంట్లో చోటు చేసుకున్నది. తోటి పిల్లలు ఆడుకోవడానికి ఇంటికి వచ్చినా అదే భాష. మళ్ళీ అమ్మ మనసు వికలమయి పోయింది. పిల్లలంతా ఆంగ్లభాషలోనే మాట్లాడుకోవడం ప్రారంభించారు. ఆఖరికి పోట్లాడుకోవడం కూడా. ఇప్పటికీ అదే వరస. ముప్పై ఎనిమిదేళ్ళు దాటిపోయాయి. అమ్మాయి ఆంగ్లభాషలో దూరవాణిలో మాట్లాడుతున్నదంటే అది చెల్లి నుండి తమ్ముడి నుండో వచ్చిన పిలుపని అర్థమయిపోతుంది.

నాలాంటి అమ్మలందరమూ కలిసి 1991లోనే తెలుగుబడి ప్రారంభించాము. వాణీ మోహన్‌గారనే ఆవిడ పిల్లలకు తెలుగు పాఠాలు బోధించేది. అలా ఇద్దరమ్మాయిలకు తెలుగక్షరాలు, చిన్న పదాలైతే నేర్పగలిగాం. ఇద్దరూ తెలుగుభాషను కూడబలుక్కుని చదువగలుగుతారు. క్లిష్టమైన పదాలు అర్థంకావు. మన సంప్రదాయాలు, పద్ధతులకు దూరం కాకుండా అన్నీ పండుగలూ సంప్రదాయపరంగా జరుపుకునేవాళ్ళం.

ఏ దేశంలో ఉన్నా బతుకమ్మ పండుగ మాత్రం ఎప్పుడూ మరిచిపోలేదు. పట్టు పరికిణీలు వేసి, జడగంటలలో పూలజడలు వేసి అమ్మాయిలను ముస్తాబు చేసేదాన్ని. బాబు కూడా అక్కలతోబాటు బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో అని పాటపాడుతూ, బతుకమ్మాలు ఆడేవాడు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ బోట్స్వానా (Telugu Association of Botswana) వారి ఆధ్వర్యంలో అన్ని పండుగలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేవి. బోట్స్వానాలో ఉన్న ఆరేళ్ళు తెలుగుతనానికి దూరం కాలేదు. పిల్లలు అన్ని సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని బహుమతులు గెలుచుకునేవాళ్ళు. అన్నీ బాగానే ఉన్నాయి కాని విదేశాలలో ఉన్న మన పిల్లలకు

ఇల్లు దాటితే తెలుగు అందుబాటులో ఉండదు. మీ పిల్లలు తెలుగు బాగా మాట్లాడుతారు అని అందరూ అంటే మురిసిపోయేదాన్ని. అమ్మాయి కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ. మళ్ళీ వేరే దేశ ప్రయాణం. విషయం మొదటికొచ్చింది. పిల్లలకు తెలుగు స్నేహితులు కరువయ్యారు. అమ్మ భాష ప్రాభవం తగ్గింది. నేను మాత్రం ప్రతి సంవత్సరం ఇండియా అసోసియేషన్ ఆఫ్ బ్రూనై వారు జరిపే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పిల్లలతో తెలుగులో ఏకపాత్రాభినయం మరియు కూచిపూడి నాట్య ప్రదర్శనలను ప్రదర్శింపచేసేదాన్ని.

భారత రాయబారకార్యాలయంలో జరిగే జెండావందన కార్యక్రమంలో మా అమ్మాయి, అబ్బాయిలు మన దేశ ఘనత గురించి జరుపుగుతున్న పురోభివృద్ధి గురించి అద్భుతంగా ప్రసంగించేవారు.

అబ్బాయి ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం, కళాశాలల విద్యాభ్యాసం, విశ్వవిద్యాలయ విద్యాభ్యాసమంతా విదేశాలలోనే జరిగింది. సహాధ్యాయులంతా అక్కడివారే అయినా. వాడు తన మూలాలను ఎప్పుడూ మరువలేదు. ప్రతి ఉగాదికి దైవదర్శనానికి వెళ్ళి, ఉగాది పచ్చడి తాగి వస్తాడు. ఇప్పటికీ సత్సంగంలో నేనేమి చెపుతానో, చెప్పాలి పత్రికలో అచ్చయిన వ్యాసాన్ని దూరవాణిలో నేను చదివి వినిపించాలి. చి-




న్నమ్మాయి కూడా అమెరికాలోనే పరిశోధన (పి.హెచ్.డి) చేసింది. నా కోడలు ఆస్ట్రేలియాకు చెందిన ప్రవాస భారతీయురాలైనా కూడా మన సంస్కృతి, సంప్రదాయాలపై మక్కువగలది. బాలవికాస్ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అంతర్జాతీయ దినోత్సవం నాడు పిల్లలు మన దేశపు స్టాలు (ప్రదర్శన దుకాణం) లో మన సంస్కృతిని ప్రతిబింబించే ఛాయాచిత్రాలు, కళాకృతులు మరియు వివిధ రకాల వస్తువులను ప్రదర్శిస్తారు. మన వంటల రుచులను అతిథులకు రుచి చూపిస్తారు.

అమెరికాలో తెలుగుబడి నాకెంతో ఊరటనిచ్చింది. రేపు పుట్టబోయే నా మనవలు, మనవరాండ్రు నాతో తెలుగుతో మాట్లాడగలరు అన్న ధీమా నాలో కలిగించింది.

ఒక బాధ్యతగల తల్లిగా పిల్లలకు రామాయణ, భారత గాథలు వినిపించాను. పంచతంత్రం కథలు వర్ణించి చెప్పాను. చారిత్రాత్మక వీరులైన శివాజీ, రాణాప్రతాప్, పృథ్వీరాజ్ చౌహాన్, ఝాన్సీలక్ష్మీబాయి లాంటి వారి కథలన్నీ పిల్లలకు తెలియజెప్పాను. పాటలు, పద్యాలు, శ్లోకాలు నేర్పాను. ఉద్యోగ నిర్వహణ మరియు పిల్లల పెంపకం సమర్థవంతంగా నిర్వహించాను. కానీ నా భయమంతా మన సంస్కృతి ఈ తరంలో అంతరించి పోవసిందేనా అని. ఈ పోటీ ప్రపంచ కాలంలో ఇవన్నీ నేర్పించే సమయం మన పిల్లలకు లేదు. వారి ఉద్యోగ నిర్వహణలు అలాంటివి మరి. ఉదయం లేచి ఆఫీసులకు బయలుదేరితే ఏ రాత్రికో ఇల్లు చేరతారు. పిల్లలతో గడిపే సమయమెంత.

పండుగలు, శుభకార్యాల సందర్భంలో విదేశాలలో ఉన్న మన పిల్లలు మనతో కలిసి పాలు పంచుకోలేని లోటు భర్తీ చేయలేనిది. దూరవాణిలో, అంతర్జాలంలో పిల్లలు మనలో మాట్లాడినపుడు వారడిగే మొదటి ప్రశ్న. 'అమ్మా! ఈ రోజేం వండావు?' అని. తల్లి చేతి వంటను మించిన పక్వాన్నం ఏముంటుంది? అయిదు నక్షత్రాల హోటల్‌లో వండే ముఖ్య వంటకానికి కూడా అమ్మ చేతి వంటే రుచి. ఈ తరం పిల్లలను నే నర్థించేది ఏమిటంటే, మనమెక్కడ ఉన్నా మన భాషా సంస్కృతులను మరువకుండా రాబోయేతరంవారికి అమ్మభాష నేర్పండి. లేకుంటే అది మన తరంలోనే అంతమై పోతుంది.

మత్స్యరాజ విజయలక్ష్మి
hargopal48@gmail.

# నవవిధ భక్తిమార్గాల్లో 8 వది - సఖ్యము అంటే స్నేహము



ఆదూరి హైమవతి

కుమారి పరుగు పరుగున వచ్చి బామ్మ దగ్గర కూర్చుంది.

"బామ్మా! ఎనిమిదో భక్తి మార్గం గురించీ చెప్పవూ ప్లీజ్!" అంది కుమారి.

"రారా! నీకోసమే ఎదురు చూస్తున్నా! ఈ రోజు నీకు సఖ్యము అంటే స్నేహం గురించీ చెప్తాను".

అనగా అనగా ఆనందపురం అని ఒక గ్రామం. ఆగ్రామంలో చాలా ఎకరాల పొలం వున్న ఒక పెద్ద రైతు రామయ్య ఉండేవాడు. ఆయనకు ఒక కుమారుడు. పేరు మాధవ్. ఆయన పొలంలో పనిచేసే పోలయ్యకూ ఒక కుమారుడున్నాడు. అతనిపేరు సోము. పోలయ్యతో పాటు అతనిభార్య రాధమ్మ కూడా వారింట పని చేసేది.

ఆ గ్రామంలో ఉండే ప్రభుత్వ పాఠశాలలో మాధవ్, సోము ఇద్దరూ చదువుతున్నారు. రామయ్య రైతుది పెద్ద బంగళా. కరెంటు లైట్లుకూడా ఉండేవి. ఆ ఊర్లో కొద్దిమందికి ధనికులకు మాత్రమే కరెంటి దీపాలు ఉండేవి .

మాధవ్ కు ఇంట్లో కరెంటు లైట్లుండటాన 'ఆ హోం వర్క్ ఎంతసేపు కరెంటు లైట్లు ఉన్నాయిగా' అనుకుంటూ పొద్దు పోయిన దాకా కాలక్షేపం చేసి అలసిపోయి హోం వర్క్ చేయకుండానే నిద్రపోయే వాడు. పంతుళ్ళు కోప్పడ్డా వాడేం పట్టించుకునేవాడే కాదు.

పోలయ్యది చిన్న పూరి గుడిసె. వారింట కరెంటు దీపాలు లేవు, చిన్న కిరోసిన్ బుడ్డి దీపం మాత్రం ఉండేది. ఒక్కోమారు కిరోసిన్ దొరక్క ఆ బుడ్డిదీపంకూడా ఉండేది కాదు.

చీకటి పడే లోగానే ఉన్నదేదో తినేసి పగలంతా పని చేయడం వలన అలసిపోయి నిద్రపోయేవారు పోలయ్య రాధమ్మ . అందుకే సోము స్కూల్ నుంచీ రాగానే ముందు హోం వర్క్ చేసేసుకుని, చదివాల్సినవీ, రాసుకోవలసినవీ పూర్తి చేసేసుకునేవాడు. అమ్మ వండిపెట్టినదేదో తినేసి తాను ఆరోజు నేర్చుకున్న పాటలు, పద్యాలు, తాను ఆరోజు చదివిన పాఠాలలోని విషయాలనూ అమ్మ, నాన్నల మధ్య పడుకుని చెప్పేవాడు, పద్యాలను పాడేవాడు.

ఇలా తాను నేర్చుకున్న పాఠాలన్నీ రిపీట్ అవడం వలన మరునాడు స్కూల్లో పంతుళ్ళు అడిగేవన్నీ చకచకా చెప్పేసేవాడు. మిగతా వారందరికంటే చక్కగా చెప్పటాన పంతుళ్ళంతా సోము అంటే చాలా ఇష్ట పడేవారు .

మాధవ్ ఇంకా కొందరు ధనికుల పిల్లలకంటే సోముకు ఎక్కువ మార్కులు వచ్చేవి. ఆటపాటల్లో-కూడా, పద్యపఠనంలో చిత్రలేఖనంలో కూడా సోము ప్రధముడుగా ఉండేవాడు.

రామయ్య కొడుకు సరిగా చదువు కోడం లేదనీ మార్కులు బాగా రావడం లేదనీ, పంతుళ్ళు చెప్పగా విని, ఆ ఊర్లో ఐదోక్లాస్ ఐపోగానే పక్కన ఉన్న నగరంలో ఆంగ్ల మీడియం స్కూల్లో చేర్చి రోజూ తన కున్న జట్కా బండి మీద ఉదయం స్కూల్లో దింపనూ, సాయం కాలం

ఇంటికి తీసుకురానూ ఏర్పాటు చేసాడు.

సోమూకూడా పక్కనున్న నగరంలో ప్రభుత్వపాఠశాలలో చేరాడు, రోజూ అమ్మ పెట్టిన చల్ది బువ్వ తినేసి, కొద్దిగా ఒక బాక్స్ లో పెట్టుకుని నడుచుకుంటూ వెళ్ళి, నడుచుకుంటూ వచ్చేవాడు. చీకటి పడక ముందే గబగబా వచ్చి హోం వర్క్ చేసుకుని స్నానం చేసి నిద్ర పోయేవాడు. ఉదయం నడుచుకుంటూ వెళ్ళేప్పుడు క్రితం రోజు చెప్పిన పాఠాలన్నీ మననం చేసుకుంటూ ఉండేవాడు.

ఆ హైస్కూల్లోనూ సోము ప్రధముడుగా రాసాగాడు.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానంకదా!

మాధవ్ రోజూ జట్కాబండిలో ఏదో ఒకటి తింటూ వెళుతూ దార్లో కనిపించిన సోము కేసి నవ్వుతూ చూసే వాడేకానీ, ఒక్క రోజైనా, వర్షంలో తడుస్తూ సోమూ నడిచి వెళుతున్నా తానొక్కడే వున్న జట్కా బండిలో ఎక్కమని పిలవనైనా పిలిచేవాడు కాదు.

మాధవ్ ఆ పెద్ద స్కూల్లో, ఎక్కువ సొమ్ము చెల్లించి చేరినా చదువులో మాత్రం తక్కువగానే ఉండేవాడు.

ఒకరోజున పెద్ద వాన రావటాన సోమూ నడుస్తూ బురదలో బుర్రున కాలు జారి జర్రున పడ్డాడు. మెల్లిగా లేచి కుంటుతూ నడుస్తుండగా వెనకే వస్తున్న మాధవ్ చూసి కూడా తన బండిలో ఎక్కించుకోనేలేదు.

జట్కా తోలే జాలయ్య "మాధవ్ బాబూ! పాపం సోమూ పడ్డట్టున్నాడు, కుంటుతూ నడుస్తున్నాడు, బండిలో ఎక్కించుకుందామా!" అని అడగ్గా, "వద్దు బండంతా బురద అవుతుంది. వాడి పక్కన నేనేలా కూర్చుంటానూ. పో పో" అని జాలయ్య మీద కోప్పడ్డాడు.

సోమూ మెల్లిగా నడుస్తూ ఇల్లు చేరి స్నానం చేసి, అమ్మ ఇచ్చిన వేడి గంజి త్రాగేసి పడుకున్నాడు, సోమూ తల్లి ఆమెకు తెలిసిన ఆకుల పసరు తెచ్చి సోమూ కాలికి రాచింది. తెల్లవారు ఝామునే లేచి, బుడ్డి దీపం వెలిగించుకుని హోం వర్కు పూర్తి చేసుకుని బడికి తయారై స్కూల్ కెళ్లబోతుండగా, పక్కింటి తిరుపతయ్య " సోమూ బాబూ! నేను మీ బడి పక్కనే కడుతున్న ఇంటివద్ద పనికి వెళుతున్నాను. రా, నా సైకిల్ మీద దింపుతాను" అని వెనుక ఎక్కించుకుని తీసుకెళు తుండగా వెనకే వస్తున్న మాధవ్ " ఓహో ! సోమూకు ఈరోజు రైడ్ దొరికిన ట్లుంది" అని హేళనగా అన్నాడు.

ఏమీ పట్టించుకోని సోమూ నవ్వేసి ఊరుకున్నాడు.

స్కూల్లో పంతులు గారు సోమూ కాలిగాయం చూసి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తెప్పించి కట్టుకట్టి ఏదో మందుబిళ్ళ ఇచ్చారు .

సాయంకాలం కూడా తిరుపతయ్య సోమూను సైకిల్ మీద తెచ్చి ఇంట్లో దించిపోయాడు. ఇలా ఒక వారం కాగానే సోమూ" తిరపతయ్య మావా! నాకాలు నొప్పి తగ్గిపోయింది, నేను నడచి పోగలను" అని చెప్పాడు.

తిరుపతయ్య " అలాగే సోం బాబూ! రేపటాల్నుంచీ నడువు, ఈరోజు నాసైకిల్ మీద రా! నీవు నా ఎనకాల కుర్చుని పాడే పాటలు వింటుంటే నాకు సైకిల్ తొక్కినట్లే లేదంటే నమ్ము. రారా ఇయ్యాల్టికి" అంటూ బలవంతాన ఎక్కించుకుని వెళ్ళాడు సోమూను.

ఆ సాయంకాలం కూడా తిరుపతయ్య స్కూల్ వదలక ముందే వచ్చి సోమూనూ సైకిల్ ఎక్కించుకుని సోమూ పాడే పాటలు వింటూమెల్లిగా తొక్కసాగాడు.

వెనుక నుంచీ మాధవ్ వస్తున్న జట్కా వెగంగా వారిని దాటి వెళుతూ బండికి కట్టిన గుఱ్ఱం కాలు మెలిక పడి క్రిందపడి పోయింది. వెనుక కూర్చుని వున్న మాధవ్ క్రింద పడి పోయాడు.

బండి చక్రం ఊడిపోయింది. బండి వెనక వస్తున్న సోమూ అది

చూసి తిరుపతయ్యకు చెప్పి సైకిల్ ఆపించి దిగి మాధవ్ ను లేపబోగా , రోజూ అతిగా తింటూ బాగా బొద్దుగా తయారైన మాధవును సోమూ లేపలేక పోయాడు. తిరుపతయ్య కు చెప్పి మాధవును లేవదీసి, తన బదులు మాధవును సైకిల్ మీద ఎక్కించి వారింట దింపమని కోరాడు తిరుపతయ్యను. రెండు-రోజులు సెలవులు వచ్చాయి.

ఆ మరునాడు మాధవ్ బండిమీద స్కూల్ కెళుతుండగా నడిచి పోతున్న సోమూ కనిపించ-గా మాధవ్ తన బండి ఆపించి, "సోమూ! నేను నిన్ను ఎంత ఎగతాళి చేసినా నేను క్రింద పడితే నన్ను లేపి, నీ బదులు నన్ను సైకిల్ ఎక్కించి మా ఇంట్లో దింపావు. నీ మంచితనం తెలుసుకోలేకపోయా-ను నన్ను మన్నించు. సోమూ! నీవూ నా జట్కా బండిలో రా ఇద్దరం వెళదాము" అని అడిగాడు.

దానికి సోము "వద్దు మాధవ్ బాబూ! నేను నడవడం వల్ల హాయిగా, ఆరోగ్యంగా ఉన్నాను. ఆపదలో ఉన్న ఎవరికైనా సాయం చేయడం మానవ ధర్మం కదా!" అని నిరాక-రించి నడిచిపోయాడు.

మరునాడు మాధవ్ "సోమూ! నాకు లెక్కలు, ఇంగ్లీషూ సరిగా అర్థం కావడం లేదు. కొంచెం చెప్తావా!




ప్లీజ్! నీవు ఎంతోమందికి చెప్తున్నా-వుటగా మీ స్కూల్లో! నాకూ చెప్పు ప్లీజ్" అని అడిగాడు మాధవ్.

"ఓహ్ దానికేం! రేపటినుంచీ నీవు కాస్త ముందువస్తే మాస్కూల్ ముందున్న చెట్టు క్రింద కూర్చుని చెప్తాను. నీకు చెప్తే నాకు ఇంకా బాగా వస్తుంది" అని చెప్పాడు.

మరునాటినుంచీ మాధవ్ కూడా బండి మానేసి సోమూతో పాటూగా నడచి స్కూల్ కెళూతూ, అర్థం-కాని వన్నీ సోమూ చెప్పగా, బాగా చదువుకో సాగాడు. దారివెంట వె-ళుతున్నంతసేపూ సోమూ మాధవ్ కు అర్థంకాని వన్నీ చెప్పసాగాడు.

తన తప్పు తెలుసుకుని మాధవ్ సోమూతో స్నేహంగా ఉంటూ, అర్థం కాని వన్నీ సోమూ ఇంటికి కూడా వచ్చి చెప్పించుకుంటూ ఆ ఏడాది పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్నాడు. నడిచిపోవటాన ఊదకాయం తగ్గి సన్నగా ఆరోగ్యం-గా తయారయ్యాడు.

"సోమూ! స్నేహం విలువ నీ వల్ల నాకు తెలిసింది నాకూ మంచి మార్కులు వస్తున్నాయి. నాకు అర్థం కానివి చెప్పడమేకాక, మంచి అలవాట్లు నీనుంచీ తె-లుసుకున్నాను. నడిచి రావటాన నా ఆరోగ్యం బాగైంది. ఉత్సాహం వచ్చింది. చదువు మీద నాకు శ్రద్ధ కలిగించిన నీ స్నేహం మరువ-లేనిది. స్నేహమంటే ఏంటో నీవల్ల నాకు తెలిసింది. నీవెంతో మంచి-వాడివి సోమూ!" అంటూ కృతజ్ఞత తెలిపాడు.

అదన్నమాట స్నేహం వలన కలిగిన ఫలితం. స్నేహం మంచివారి తో చేస్తే బాగుపడతారు. చెడువారితో చేరితే చెడిపోతారు.

మంచి వారితో స్నేహం మరువపు మొక్క వంటిది. గుర్తుంచుకో కుమారీ! " అని కథ ముగించింది బామ్మ.

# మా ఊరి నందుల ఆత్మీయ కథ



## నందుల ప్రభాకర శాస్త్రి

(గత సంచిక తరువాయి)

లంకంత ఇల్లు కూలిపోయింది. కేవలం రెండు అంకణాలు మాత్రం పడిపోకుండా ఉండేది. అందులో మా పెద్దత్తను అవసానసమయంలో ఉంచారు. ఋషి వ్యాలి వదిలి హైదరాబాదులో ఉద్యోగం వెతుక్కున్నాను. ఋషి వ్యాలి స్కూల్లో వచ్చిన ప్రావిడెంట్ ఫండ్ ఐదు వందలతో భాకరాపేటలో 'కుటీరం' నిర్మించాలనుకున్నాం. సుబ్బన్న, నేను ముటుకుందారు పల్లెకు పోయి కొట్టం సామాను మాట్లాడి, మే నెలలో... నెలంతా పట్టింది కొట్టం పూర్తయ్యేనాటికి.

ఈ మధ్యకాలం లోనే పెద్దనాన్న కాలం చేశారు. రెండు రోజులుండి వెళ్లి, ఆయన అల్లుడితో... 'తోట బ్రహ్మాండంగా పండింది. నడుములెత్తున రాగి పెరిగింది. 'పిడికెడు' సైజులో కంకులు పచ్చగా నిగనిగలాడుతూంది' అని అల్లుడికి చెప్పారట. ఆశపడిన అల్లుడు చూద్దామని మిట్ట మధ్యాహ్నానికి భాకరాపేట చేరుకుంటూ దూరాన్నుంచే తోట కనిపిస్తుంది. నిజంగా..నే నల్లగా ... గాలికి ఊగిపోతున్న పైరు కలిపించిందట.

దగ్గరకు వచ్చి చూస్తే బీడుపొలం. ఎండ గుర్రాలు పరిగెడుతూ.. అలా కనిపించేటప్పటికి .. ఆవేశంతో ఇంటికి వెళ్లి.. పెద్దనాన్నపై చేయి చేసుకున్నాడట. అవమాన భారాన్ని భరించలేని ఆ మహానుభావుడు ఉదయాన్నే కాలకృత్యానికని వచ్చి బావిలో దూకి ప్రాణత్యాగం చేశాడట. నేలతల్లిని నమ్ముకుని నందీశ్వరుని పూజించి... జీవితకాలం పనిచేసిన కృషీవలునికి... అవసాన దశలో కూడా... తాను నమ్ముకున్న పొలం 'ఏదో ఒకరోజు కన్నతల్లిలా ఆదరించి, కనికరించి, నిండుగా పండి, జీవితాన్ని పండిస్తుందన్న సంపూర్ణ విశ్వాసంతో ఉంటాడు' కాబట్టే తన కళ్ళకు పంటపొలం ఎప్పుడూ నిండుగానే కనిపిస్తుంది. అది అర్థం చేసుకోలేని కామయ్య బావ అవహేళన చేశాడని చేయి చేసుకున్నాడు. మనసా.. వాచా.. కర్మణా పొలం పండుతుందనే నమ్మాడు ఆనాటి రైతు. పులిలా బ్రతికిన రైతుబిడ్డ దశమ గ్రహం ఆగ్రహానికి బలి అయ్యాడు.

ఆ తరువాత చాలాకాలం అమ్మ నాన్న ఆ కొట్టం లోనే జీవించారు. పాత్రసామాగ్రి, ఆభరణాలు, ఐశ్వర్యాలు... అన్నీ పోయాయి. నాన్న 'సంచారం' చేసి సంపాదించేవాడు. నేను ఒయాసిస్ స్కూల్ లో మా సుబ్బన్నకు బి. ఇడి చెయ్యటానికి ఒక సంవత్సరం పాటు ఖర్చులకు పంపేవాడిని. ఈ సమయంలోనే ఒకసారి నేను హైదరాబాదు నుండి భాకరాపేట రావటం తటస్థించింది. అప్పుడప్పుడే పలుగురాళ్ళపల్లెకు బస్సు పడింది. ప్రయాణికులు నిండుగా కిటకిటలాడేవారు.

బస్సులో నా వెనుక సీటు దగ్గర ఎవరో ముసుగేసుకుని నిలబడివున్నాడు. ఆమె ప్రక్కన బహుశా భర్త అనుకుంటా.. ఆయనున్నాడు. బస్సు సడన్ బ్రేక్ తో ఆగింది. ముసుగాయన తూలిపడ్డాడు. భర్త కోపగించుకుని 'ముసలినా..' అంటూ చెయ్యెత్తబోయాడు. భార్య వారించింది. వెనక్కు తిరిగి చూస్తే.. 'పెద్దరామన్న'! కళ్ళలో ఎక్కడో... ఆరిన కన్నీటిచుక్క. తిట్టుకు దీవెనకు అతీతంగా వున్నాడు. నాకు గుండెల్లో గునపం గుచ్చినంత బాధగా కలిగింది.

నేను లేచి ఆయన్ను కూర్చోపెట్టాను. నన్ను గుర్తించలేదు. క్రిష్టియ-



న్ పాలెం వెళుతున్న భార్య భర్తలిద్దరూ నా చర్యకు ఆశ్చర్యపడ్డారు. ఎంతోమందికి ఆకలి తీర్చిన 'ఆ పెద్దరైతు'కు జరిగిన సత్కారం.

ఇంటికి వచ్చాను. ఇంట్లో కట్టెల పొయ్యి నాలుగైదు అంచులు పోయిన మసిపట్టిన సిల్వరి గిన్నెలు సొట్టలు పోయిన ఇక సిల్వరి బాణలి. అమ్మ వాటిలోనే ఇడ్లీలు దోసెలు అన్ని వంటలు చేసేది. అమృతతుల్యంగా వుండేవి. ఆ రోజు దోసెలు వేరుశనక్కాయల ఊరిమిండి చేసింది. నేను తింటూ వుండగానే పెద్దరామన్న వచ్చాడు. 'సుబ్బమ్మక్కయ్యా' అంటూ... 'రా...రామన్నా' అంటూ అమ్మ ఆహ్వానం పలికింది.

గోడకానుకుని కూర్చున్నాడు రామన్న. అమ్మ రెండు దోసెలు శనక్కాయ పచ్చడి వేసింది. నిదానంగా దోసె తుంచి పచ్చడిలో అద్ది బొటనవ్రేలితో నోట్లోకి దురుగుతున్నాడు. చిన్నప్పుడెప్పుడో దవడ ఆపరేషన్ అయి సగం నోరు కూడా కొట్టివేశారు. తింటూ... తింటూ నన్ను ఎవరని అడిగాడు. 'ప్రభయ్య' అని చెప్పగానే గుర్తుపట్టినట్టున్నాడు.

ఇంకొక దోసె వేస్తానంటే వద్దన్నాడు. ఆకు బయట పడేసి... చెయ్యి కడుక్కుని మంచినీళ్లు తాగి రెండు చేతులు ఎట్టి అమ్మకు నమస్కారం చేసి, 'దోసెలు తినకుండానే పోతాననుకున్నా... మహాతల్లివి, నా కడుపు చూసి పెట్టావు. ఎన్నో రోజులనుండి రామయ్య పెండ్లాం అంగట్లో దోసెలు తినాలనిపించేది. పోవాలంటే అవమానం. చేతిలో సమయానికి డబ్బు ఉండదు' అంటూ కన్నీళ్లు పెట్టుకుని వెళ్లిపోయాడు. రేపు కూడా రమ్మని పిలిచింది అమ్మ. రెండు రోజుల క్రితం వచ్చి 'దోసెలు తినాలని వుంది' అన్నాడట. ఆ దోసెల ముచ్చట అలా తీర్చింది అమ్మ.

నేను మళ్ళీ హైదరాబాదు వచ్చేశాను. ఓ వారం రోజుల తరువాత కన్ను మూశాడట రామన్న. ఇలా ఎంతమంది చివరి కోరికలు అమ్మ చేతి వంటతో తృప్తి పరచిందో.... ఎవరికీ చెప్పేది కాదు.

భాకరాపేట గ్రామానికి మంచి జరిగినా చేదు జరిగినా సగం పాత్ర తప్పకుండ రాయిపెద్ది వెంకటరమణయ్య గారిదే. ఊరికి పెద్దమనిషి, పంచాయితీలు చెప్పడం, ఊర్లో శనక్కాయల వ్యాపారం చేయటం ఇలా ఆయన పాత్ర చాలా వుండేది. చాలా కాలం పాటు నందులవారి కుటుంబానికి రాయిపెద్ది వారి కుటుంబానికి వైరాలు లేకపోయినప్పటికీ ఎక్కడో అంతరాల్లో అనుమానాలు అవమానాలు మిగిలిపోయుండేవి. అవి ఆరిపోకుండా ఊర్లోవాళ్ళు రాజేస్తూ తమ పనిని గడుపుకునేవారు.

(ఇంకా వుంది)



# శ్రీ వచన భూషణం



(గత సంచిక తరువాయి)

శ్రీవేంకటాచార్యులు



పిళ్ళై లోకాచార్యస్వామి వారు మన పూర్వాచార్యులు ఆళ్వారా-రుల సంస్కృత మరియు ద్రావిడ వేదసూక్తులను చిన్న చిన్న సూ-త్రాలుగా అందరికీ వేదసార-ము అందవలెనని భావించి శ్రీ వచన భూషణము అనే గ్రంథ-మును రూపొందించి మనకు అందించారు.

ఈ గ్రంథము చదవడం ఎంత ముఖ్యమో చదివినది అర్ధం చేసుకుని ఆచరించడము కూడా అంతే ముఖ్యము. ఈ గ్రంథము నాలుగు ప్రకరణాలుగా రూపు ది-ద్దుకున్నది. అందు ప్రథమ ప్రకర-ణములో 114 సూత్రాలు ఉన్నాయి.

అస్మదాచార్యులు మరియు పర-మాత్ముని యొక్క అనుగ్రహంతో ఒక్కొక్క సూత్రాన్ని మన అందరికీ అర్ధమయ్యే రీతిలో చక్కగా విస్త-రించుకునే ప్రయత్నం చేద్దాం.

1. వేదార్ధము తెలుసుకోవాలంటే స్మృతులు ఇతిహాస పురాణముల చేతనే

అసలు సమస్త చరాచర సృష్టి ప్రారంభానికి ముందు శ్రీమన్నా-రాయణుని నాభి కమలం నుండి బ్రహ్మ ఉద్భవించగా, వారికి శ్రీ-మన్నారాయణుడే వేదములను సవివరంగా అందించి వీటి సహ-కారములతో జీవ సృష్టి ప్రారం-భించమని ఆదేశించాడు. దీనిని బట్టి వేదాలు అపౌరుషేయం. పరమాత్మ అనుగ్రహంతో లభిం-చినవి అంతేకాని చతుర్ముఖ బ్రహ్మ లేదా వారిచేత సృష్టించ-బడినవారు కానీ వ్రాసినవి కావు. పూర్వము ఋషులు వేదము-లోని ఋక్కులు, యజస్సులు సామలు అన్నీ కలిపి ఏక వేదరా-శిగా అధ్యయనం చేస్తుండేవారు. అలా అధ్యయనం చేసినవారి సంఖ్య చాలా తక్కువగా ఉండేది.

చతుర్ముఖ బ్రహ్మ సృష్టించిన మానవజాతి అంతటికీ వేదసారం అందాలనేది పరమాత్మ లక్ష్యం. తన లక్ష్యం నెరవేరేందుకు ఆ పరమాత్మే వేదవ్యాసునిగా అవత-రించి మొత్తం వేదరాశిని ఋక్, యజుర్,సామ, అధర్వ వేదము-లుగా విభజించి, వారి శిష్యులతో పైలునకు ఋగ్వేదాన్ని, వైశంపా-యనకు యజుర్వేదాన్ని, జైమినికి సామవేదాన్ని సుమంతునకు అధర్వ వేదాన్ని అందించి ఆనాటి నుంచి నేటివరకు గురుశిష్య పరంపరగా ఈ భూమిపై వేదం విద్యావ్యాప్తి కొనసాగే విధముగా చేశారు. మనకు వారసత్వం-గా లభించిన వేదం విద్య కొన్ని సంఘ వ్యతిరేక శక్తుల చర్యలవల్ల నశించి కాలక్రమేణా వేదంలోని 90 % శాఖలను కోల్పోవడం జరిగింది. మిగిలిన 10%మాత్రమే వ్యాప్తిలో ఉన్నాయి. వేదం కేవలం



దైవ సంబంధమైన విషయములనేకాక సమాజములోని వ్యక్తి యొక్క నడవడిక ఎలా ఉండాలి అర్ధ సాధన విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేయవలసిన కృషి, వ్యక్తిగత, సామాజిక ప్రగతికి ఏవిధంగా నడుచుకోవాలి మరియు మన జీవితానికి హితాన్ని కలిగించే అనేక అంశాలు వేదం నుండి గ్రహించవచ్చును.

వేదములలో ఎంతో విజ్ఞానం దాగివుంది అనడానికి నిదర్శనం విమానాలు వేదకాలం నాటి నుంచి ఉన్నాయని, ఇటు భూ వాతావరణంలో, అటు అంతరిక్షంలో సంచరించేవని ఋగ్వేదం తెలియజేస్తోంది. విమాన ప్రస్తావన ఋక్, యజుర్, అథర్వ వేదాలలో ఉంది. విమానాలకు మూడు చక్రాలు ఉంటాయని ఋక్సంహిత తెలియజేస్తోంది. మయుడు, భరద్వాజుడు తమ తమ గ్రంథాలలో అనేక రకాల విమానాలు వేదకాలం నాడే ఉన్నాయని తెలియజేశారు.

విదేశీయులు మన వేదం గ్రంథములలో విజ్ఞానం దాగివుంది అనే సత్యాన్ని గమనించి, అందలి విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి అన్న తపనతో వేదాలు సంస్కృత భాషలో ఉన్నాయి గాన, ఆ యా దేశాల పాలకులు సైతం సంస్కృత భాష వ్యాప్తికి కృషి చేస్తూ, అందు నిక్షిప్తమైయున్న జ్ఞాన విజ్ఞాన సంపద వెలికితీసి దేశ రక్షణకు, వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి వినియోగించాలని ప్రయత్నిస్తుంటే, దీనికి భిన్నంగా మన దేశంలో వేదములు మరియు సంస్కృత భాష పట్ల నమ్మకం క్రమేపీ క్షీణిస్తోంది. ఆనాటి అఖండ భారతదేశంలో వేదాధ్యయనం గావించిన పెద్దల సలహా సంప్రదింపులతో రాజులు పరిపాలన గావించుటచే పాడిపంటలకు, ధనధాన్యములను, జ్ఞాన విజ్ఞాన సంపదలకు కొరత లేని పుణ్యభూమిగా కీర్తింపబడేదని పెద్దలు తెలియజేస్తారు.

(ఇంకా వుంది)

# క్రాస్ వర్డ్ పజిల్స్ - కథా కమా మేషు -1



## చాగంటి కృష్ణకుమారి

వీటిని cryptic puzzles అంటారు. ఎందుకంటె మర్మగర్భితంగా ఇచ్చిన సూచన ఆధారంగా పూరించాల్సిన పదాన్ని కనిపెట్టడానికి కొంత శ్రమపడాలి.

క్రిప్టిక్ పజిల్స్ ని అమెరికా లో 'బ్రిటిష్ స్టైల్ పజిల్స్' అని అంటారు.

డిసెంబరు 7, 1941న జపాన్ అమెరికా యొక్క పెరల్ హార్బర్ నౌకా స్థావరంపై దాడి చేసింది. ఇది జరిగిన రెండునెలలకే 15వతేదీ ఫిబ్రవరి నెల 1942లో అమెరికా తన Times పత్రికలో క్రాస్ వర్డ్ పజిల్స్ ని చేర్చవలసి వచ్చింది . ఆసమయంలో పజిల్ ఒకఅవసరంగా మారింది. ఏదో సరదాగా వినోదిస్తూ కాలం గడపడానికి మాత్రమే కాదు,యుద్ధవార్తలను చదివి భయకంపితులై నిరుత్సాహానికి లోను కాకుండా ప్రజలదృష్టిని మళ్లించడానికి క్రాస్ వర్డ్ పజిల్ ని ఒక సాధనంగా వాడవచ్చునని భావించిన ఆ పత్రిక సంపాదకులు ప్రచురణ కర్త Arthur Hay Sulzberger చెప్పగా వెంటనే అతను దానిని పత్రికలో చేర్చడానికి సంసిద్ధుడయాడు.కానీ అవి తప్పనిసరిగా నాణ్యతా పరంగా దేశంలో సర్వోత్తమమైనవిగా నిలవాలి అని అభిప్రాయపడ్డాడు. తొలుత అమెరికాలో New York World క్రాస్ వర్డ్ పజిల్స్ కి ఎడిటర్ గా పనిచేసిన అనుభవజ్ఞురాలు, అప్పుడు ప్రసిద్ధికెక్కిన Simon and Schuster వారి క్రాస్ వర్డ్ పజిల్స్ కి ఎడిటర్ గా పని చేస్తున్న Margaret Petherbridge Farrar ని వీటిపర్యవేక్షణకి నియమించాడు. ఈమె కంటికి ఇంపుగా లేని పజిల్స్ ని నిరాకరించింది. అలాగే అధారాలివ్వడంలో తేలికతనాన్ని ఒప్పుకోలేదు.పజిల్ రూపకల్పనకు కచ్చితమైన సుత్రాలను రూపొందించింది. క్రాస్ వర్డ్ పజిల్ చదరానికి కచ్చితంగా భ్రమణ సౌష్టవం వుండి తీరాలన్నది. చదరంలోని పదాలు, వాటి ఆధారలకు నియంత్రణ వుండాలన్నది. తప్పులు దొర్లకుండా ఉందేందుకు తణిఖీలు తప్పని సరి అన్నది. అంతే కాదు,పదాలకిచ్చిన అధారాలకు వాటి సమాధానాలకు సార్వజనీనత వుండాలన్నది. ఈమె పెట్టిన ఈ నియమాలు స్థిరమై ప్రపంచవ్యాప్తంగా వాడుకలోకి వచ్చాయి.

క్రాస్ వర్డ్ పజిల్స్ కి వుండవలసిన ప్రధాన లక్షణం చదరంలోని నలుపు తెలుపు గడుల అమరికలో సందర్యం , చూడగానే ఆకట్టుకొనే లక్ష ణం. ఈ చక్కదనాన్ని పొందడానికి చదరంలో తెలుపు నలుపు గడులలో అమరిక ఆచదరానికి నాలుగింతల,లేదా రెండింతల భ్రమర సౌష్టవం చేకూర్చేది గా వుండాలన్నది నియమము.

ఖాళీచదరానికి నాలుగింతల భ్రమణ సౌష్టవం వుంది.$90^0$ చదరాన్ని తిప్పినప్పుడు, $180^0$ తిప్పినప్పుడు $270^0$ తిప్పినప్పుడు $360^0$ తిప్పినప్పుడు తన తొలి రూపంలో కనిపిస్తుంది .

(ఇంకా వుంది)

# గడి - నుడి

చాగంటి కృష్ణకుమారి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | | | ■ | | | 2 |
| | ■ | 3 | ■ | | ■ | 4 | ■ | |
| 5 | | ■ | 6 | | | ■ | 7 | |
| ■ | ■ | 8 | ■ | 9 | ■ | 10 | ■ | |
| 11 | | | | ■ | 12 | | | |
| | ■ | | ■ | 13 | ■ | | ■ | ■ |
| 14 | | ■ | 15 | | | ■ | 16 | |
| | ■ | | ■ | | ■ | 17 | ■ | |
| | | 18 | ■ | | | | | 19 |

**సూచనలు: నిలువు:**

2. ఖనిజము Pb5(VO4)3Cl లో దొరికిన లోహము (5)

3. పాచిపళ్ళ దాసరి పాడిందే పాడితేనేం గాక! ఆ కచేరీలో పాలు పుష్కలంగా దొరికినప్పుడు! (2)

4. దాటే దాకా ఓడ మల్లయ్య దాటాక బోడి మల్లయ్య(2)

5. నేరేడు పండ్లకి తీపి పులుపు తో పాటూ ఈ రుచి కూడా వుంటుంది(3)

8. పెట్టె(3)

9.వారస వాహిక , వారసత్వ లక్షణాలను సంక్రమింపచేస్తుంది. ఆంగ్లపదం(4)

10.దారులు(3)

11. లోహపు పేరు అరెబిక్ పదమైన 'zargun' నుండి ఉత్పాదితము. బంగారం వంటి రంగు గల అని అర్థము (5)

13. నిలువు-2 లోని ఖనిజంలో ఈ లోహమే వుందని ఫ్రెంచి శాస్త్రజ్ఞులు పొరపాటు పడ్డారు ( 4)

17. కొండ (2)

18. ఒట్టు(2)

19. స్నేహపూర్వక సంభాషణము; ఇష్టాలాపము (3)

**సూచనలు: అడ్డము:**

1. ఈ ఆల్కలిలోహం పేరు 'రుపిడస్' (rubidius) పదంనుండి పుట్టింది రుపిడస్ అంటే గాఢమైన ఎరుపు (5)

2. సన్నగా పొడవుగాఎదుగుతుంది.దీనితో వేణువు,మొదలైన ఎన్నోవాద్య పరికరాలు తయారవుతాయి (3)

5. "వలదన్న వినదీ మనసు, కలనైన నిన్నే తలచు..." ఒకానొక రాజువున్నాడిక్కడ! (2)

6. అంగీకారంలోనే వుంటుంది సంతోషంకూడా!(3)

7. ఈ ఎర్రనిపండ్లు కొంచెం తియ్యగా, కొంచెం వగరుగా ఉంటాయి.వీటికిందన పెరిగిన విత్తనపు కాయలోని పప్పు. (2)

11. జంతు పదార్థముల నుండి సేకరించిన ప్రొటీన్.కొల్లాజెన్ నుండి లభిస్తుంది(4)

12. నియోబియమ్ తో బాగాపోలికలుడడం వల్ల ఈలోహాన్ని కనుగొనడం,శుద్దస్థితి లో పొందడం చాలాకష్టమైంది.(4)

14. దీప్తి(2)

15.దివ్య మైన రూపము గల స్త్రీ, విభునికి పత్రిక రాసిందేమో అని సందేహమా?! (3)

16. "తాపత్రయం"- మూడెందుకు లెండి ఒకటిచాలదూ ఈ వేసవిలో ఉక్కపోతకీ! (2)

18. K Al (SO4)$_2$.12H$_2$O దీని పేరేమిటి ? (3)

19.పరమాణు సంఖ్య 62 గాగల మూలకం (4)

# మన తెలుగు సామెతలు



భారతీ శర్మ

సామెతలు లేదా లోకోక్తులు ప్రజల భాషలో మరల మరల వాడే వాక్యాలు. ఈ సామెతల్లో అనుభవసారం ఓ హెచ్చరిక, ఓదార్పు, ప్రోత్సాహం జీవిత సత్యాలు మనిషి ఉనికి, అతని నైజం తేటతెల్లం అవుతాయి. సామెతలు సంభాషణల్లో పట్టుని పెంచుతాయి. మన అమ్మమ్మలు, బామ్మలు సందర్భానుసారంగా ఈ సామెతలు వాడి మనకి సరైన మార్గాన్ని చూపించేవారు. భాష కంటే భావం ప్రధానంగా ఈ సామెతలు ఉంటాయి. వీటిని వాడడంతో భాష రమణీయత పెరుగుతుంది. కొన్ని సామెతలు మన దేశ చరిత్రను తెలుపుతాయి.

ఉదా : ఏమి అప్పాజీ అంటే కాలం కొద్దీ రాయండీ అన్నాడట.

అలాగే ఆక్షేపణ, వెటకారం చేసుకోవడం వస్తువుగా ఉన్న సామెతలు చాలా ఉన్నాయి. చమత్కారంగా మాట్లాడుతూ ఒక్క సామెత ప్రయోగంతో జటిల సమస్యలను పరిష్కరించే వారు పూర్వం మన పెద్దలు. దాదాపు అన్ని సామెతలు మన ఆలోచనా విధానాన్ని సరైన మార్గంలో ఉండేలా సూచిస్తాయి.

మనమున్న ఈ టెక్నాలజి యుగంలో మెసేజిలు టైపు చేసుకోవడంతో భాష భావయుక్తంగా మాట్లాడుకోవడం, చిలిపి ఛలోక్తులు అన్నీ అంతరించిపోతూ మర మనుష్యులుగా మారుతున్నాము. కానీ మనం చక్కని భాష మాట్లాడుతూ, సామెతలను వాడుతూ ఉంటే పిల్లలు చక్కగా అర్థం చేసుకుంటారు. అందువలన ప్రయత్నం తప్పకుండా చేద్దాం. ఆలస్యం అయినా ఫలితం ఖచ్చితంగా ఉంటుందని నా నమ్మకం. అందుకే ఈ సంచికలో కొన్ని సామెతలు మీ ముందు ఉంచుతున్నాను.

సందర్భానుసారంగా వాడడం మొదలు పెట్టేద్దాం రండి!

1. అంత్య నిష్టూరం కన్నా ఆది నిష్టూరం మేలు.
2. అంబలి తాగేవాడికి మీసాలు ఎత్తేవారు కొందరు.
3. చెప్పేవాడికి అడిగినవాడు లోకువ.
4. అనువుగాని చోట అధికులమనరాదు.
5. అందితే సిగ అందకపోతే కాళ్ళు
6. అడగనిదే అమ్మ అయినా పెట్టదు
7. అంధునకు అద్దం చూపినట్లు
8. అగడ్తలో పిల్లికి అదే వైకుంఠం
9. అడవిలో కాచిన వెన్నెల ముదిమిలో చేసిన పెళ్లి
10. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని
11. అగ్నికి వాయువు తోడైనట్లు
12. అడ్డాల నాడు బిడ్డ గానీ గడ్డాల నాడు బిడ్డ కాదు

13. అతి రహస్యం బట్టబయలు
14. అదిగో అంటే ఆరు నెలలు
15. అదిగో తోక అంటే ఇదిగో పులి
16. అద్దం అబద్ధం ఆడుతుందా
17. అయితే ఆదివారం కాకుంటే సోమవారం
18. ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం
19. అన్నీ సాగితే రోగమంత సుఖము లేదు
20. అయినవారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో
21. అయ్యవారిని చెయ్యబోతే కోతి అయ్యింది
22. అప్పు చేసి పప్పు కూడు
23. అర ఘడియ భోగం ఆర్నెల్ల రోగం
24. అందానికి నేను రాగానికి మా అక్క అన్నదట
25. అవ్వా కావాలి బువ్వా కావాలి అంటే ఎలా?
26. అరటి పండు ఒలిచి నోట్లో పెట్టినట్లు
27. ఆకలి ఆకలి అత్తగారూ అంటే రోకలి మింగే కోడలా అన్నదట!
28. ఆకలి రుచి ఎరగదు నిద్ర సుఖమెరుగదు
29. ఆకాశానికి నిచ్చెన వేయటం
30. ఆదిలోనే హంసపాదు
31. ఆరు నెలలు సావాసం చేస్తే వారు వీరవుతారు
32. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ.
33. ఆవగింజంత సందుంటే అరవై  గారెలు అప్పుడే తినేవాడిని కదా!
34. అందని ద్రాక్షపళ్ళు పుల్లన అన్నట్లు.
35. ఇంట గెలిచి రచ్చ గెలవాలి
36. ఇంటి చక్కదనం ఇల్లాలే చెబుతుంది
37. ఇంటిదొంగని ఈశ్వరుడైనా పట్టలేడు
38. ఇంట్లో ఈగల మోత బయట పల్లకీ మోత
39. ఇల్లు అలకగానే పండుగ కాదు
40. ఇంటి కన్నా గుడి పదిలం

భలేగా ఉన్నాయి కదండీ ఈ సామెతలు? తప్పకుండా మనం వీటిని చదువుకుని గుర్తు ఉంచుకుని సందర్భాను-సారం వాడుతూ వుంటే చాలా సరదాగా గమ్మత్తుగా అనిపిస్తాయి. కొన్ని హెచ్చరికలు, అనుభవాలు, జీవిత సత్యాలు మన మానసిక స్థైర్యాన్ని పెంచుతాయి కూడా. సామెతలు, కథలు మన తెలుగువారి ఉనికి!

# “ఆధ్యాత్మిక సాహితీ వేత్త,అధునాతన ఆర్ష కవిఆచార్య మసన చెన్నప్ప”



తుమ్మూరి రాం మోహనరావు

కొన్ని పేర్ల విశిష్టత ఏమిటో కాని, మొదటిసారి విన్నప్పుడే అవి బలంగా మనసులో నాటుకుపోతాయి. అలా విశిష్టమైన పేర్లలో ఒకటి, రెండు తగణాల మధ్య ఒక నగణం అందంగా అమరిన పేరు ‘ఆచార్య మసన చెన్నప్ప’.

వీరి పేరు విని చాలా రోజులే ఐనా, హైదరాబాదు వచ్చిన తరువాత కొన్ని సాహిత్యసమావేశాలలో వేదికల మీద చూసినా, వీరిని కాస్త దగ్గరగా చూడటం మాత్రం వారు వేదిక మీద ఉన్నప్పుడు నేను పాల్గొన్న తొలి సమావేశం తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగానిర్వహించబడిన పద్యకవి సమ్మేళనంలో.

ఆ తరువాత కొన్నాళ్లకు మా తెలుగు సాహితీ సదస్సు మిత్రుడు తన పుస్తకానికి ఆయన చేత ముందు మాట రాయించుకోవాలనుకోవడంతో నాకు ఆయన్ని వారి ఇంటివద్ద కలుసుకునే అవకాశం దొరికింది. వారు నేనుండే చోటికి దగ్గరలోనే వుంటారని తెలిసింది. ఒక రోజు ఫోన్ చేసి వెళ్లాను బోడుప్పల్ లో ఉన్న వారి నివాసానికి. నేను వెళ్లే సరికి వారు కొందరు ఆధ్యాత్మిక ప్రియులకు ఏదో ఉపనిషత్తును వివరిస్తూ ఉన్నారు.
కాసేపు అలాగే కూర్చుని విన్నాను. గహనమైన విషయాలను అతి సరళంగా తెలియజేసే నైపుణ్యం నన్ను అబ్బుర పరచింది. మాటల్లో కొలది విరామమిచ్చి నాతో మాట్లాడటం, నేను వచ్చిన పని చెప్పి మిత్రుడి డిటిపి కాపి అందజేసి తిరిగి వచ్చాను. రెండవ సారి వారు రాసిన ముందుమాట తేవడానికి వెళ్లినప్పుడు ఒక్కరే ఉండటంతో చాలా సేపు మాట్లాడుకున్నాం. అప్పుడు తెలిసింది వారి సాహిత్య గరిమ. ఆధ్యాత్మిక ఔన్నత్యం.

మామూలు ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో ప్రవేశించి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖకు అధిపతికూడా అయ్యారంటే వారి కృషిఎంత అనన్య సామాన్యమైనదో అనిపిస్తుంది.

‘మల్లి పదాలు’ అనే కవిత్వ సంపుటితో మొదలిడి ఇటీవలనే వారు వెలువరించిన‘మాతృగీత’ తో వారి పుస్తకాల సంఖ్య ముప్పై మూడుకు చేరింది. కవిత్వము, పరిశోధన, సాహిత్య వ్యాసాలు, ఆధ్యాత్మిక వ్యాసాలు, ఉపనిషత్తుల అనువాదాలు, గేయకావ్యాలు ఇలా విభిన్న అంశాలతో వీరి రచనలు అలరారుతున్నాయి. వీటికి తోడు అమెరికా పర్యటనానుభవాలు యాత్రాస్మృతి కాగా, సతీవియోగంతో ఏర్పడిన క్లేశాన్ని ప్రమీలా త్రిశతి అనేది సతీస్మృతి కావ్యం.

గురజాడ అంటుగట్టిన మాత్రాచ్ఛందస్సు ముత్యాల సరం వీరి కలానికి అత్యంతప్రియమైనది. అందుకే చాలా గ్రంథాలు ముత్యాల సరాల్లో సరళంగా సాగుతాయి. బృహదారణ్యకోపనిషత్తును ‘బృహద్గీత’ గా అందించారు.

బ్రహ్మయే ప్రియమైన రూపము
అదియు నాకాశమ్ము కైవడి
అంతటయును ప్రతిష్టితమ్మగు
దానినే భజియింపవలయును

శ్లోకాన్ని ఇలా ముత్యాలసరంగా చెప్పడం చెన్నప్పగారికే చెల్లింది.
అలాగే ఛాందోగ్యోపనిషత్తును ఉద్గీథంగా వెలువరించారు.అందులోని శ్లోకానికివారి సరళానువాదం చూడండి.

"అగ్నిలో ఋత్విజులు వేడుక
మంథనముగావించుటే 'హిం
కార' మనబడు యగ్ని బుట్టెడు
ధూమమే 'ప్రస్తావ' మనబడు"

ఎంత సుబోధకంగా ఉంది.
కొందరి గురించి కొన్ని మాటల్లో చెప్ప వచ్చు. కాని మసన చెన్నప్ప గారి వంటి విశిష్ట వ్యక్తుల్ని పరిచయం చెయ్యాలంటే కష్టమైన పని.ఎక్కడ మొదలు పెట్టాలి ఏ విషయం ముందుచెప్పాలి అనే ప్రశ్నలు ఉద్భ-విస్తాయి. పూర్వజన్మసుకృతం లేనిదే బ్రహ్మవిద్య అలవడటం కష్టం. అందునా ఒక వెనుక బడిన వర్గాని-కి చెందిన మగ్గంమీద బట్టలునేసు-కునే పద్మశాలి వంశంలో జన్మించిన చెన్నప్పగారు వేదవిద్య నభ్యసిం-చటం దానిని మనసా వాచాకర్మణా అవలంబించటం నిజంగా వారి పూర్వ జన్మల పుణ్య ఫలమే.

తెలుగులో ఎం.ఏ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయి గురజాడ స్మారక స్వ-ర్ణపతకాన్ని పొందిన వీరు, వేటూరి ప్రభాకర శాస్త్రి వాఙ్మయసూచిక పై ఎం.ఫిల్ చేశారు. ఆపై తెలుగులో ప్రాచీనకావ్యాలు గ్రామీణ జీవనచి-త్రణ అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేటు పొందారు

అలాగే బహుభాషా కోవిదులు, ఆంధ్ర అగస్త్యులు గా పేరుగాంచిన గుండేరావు హర్కారే గారి శుశ్రూష చేసుకునే భాగ్యం మసన చెన్నప్ప గారికి విద్యార్థిదశలో లభించటంతో సంస్కృతం మీద పట్టు దొరికింది. అందుకే వారు అనేక ఉపనిష-త్తులను ఔపోసన పట్టగలిగారు.

కనుకనే 'అక్షరకేతనం' అనే పరి-శోధనా వ్యాసాల సంపుటిలో 103 ఉపనిషత్తులలోని ముఖ్యాంశాల-ను ప్రస్తుత జీవనవిధానానికి ఎలా అన్వయించుకోవాలో చెప్పగలిగారు ప్రగతి శీల మానవతా మూల్యాలు అనే శీర్షికతో రాసిన పరిశోధక వ్యాసంలో.
"దేన్నయినా హేతుబద్ధంగా ఆలో-చించి, సత్యాన్ని అతిక్రమించకుం-డా, స్వార్థానికి తావు లేని విశ్వమానవ కల్యాణ దృష్టిని అలవరచుకోవడమే ప్రగతిశీల మానవతాదృక్పథం" అని నిర్వచించగలగడం లో వారి అధ్య-యన గాఢత,పరిశోధనాపటిమ,సా-హితీ గరిమ తెలియవస్తాయి.

(ఇంకా వుంది)

# మనమూ మారాలి....



పోడూరి శ్రీనివాసరావు

కాలం మారుతోంది ...
ఋతువులు మారుతున్నాయి ...
వాతావరణం మారుతోంది ...
విజ్ఞానం  మారుతోంది ......

అన్నీ మారుతున్నాయి
కానీ మారనిదొకటే!
మనిషి మూర్ఖత్వం!!
ఎందుకంత పట్టుదల?

జంతువులు సైతం ...
ప్రకృతికి లోబడి
తమని తాము మార్చుకుంటూ....
పరివర్తనను ఆహ్వానిస్తూనే ఉన్నాయి!

కానీ మూర్ఖత్వం మూర్తీభవించుకున్న
మానవుడు మాత్రం  మారనంటున్నాడు
తన మూర్ఖత్వాన్ని వదలనంటున్నాడు
పట్టుదలను మాననంటున్నాడు

మోసమనే సాలెగూడులో చిక్కిన మానవుడు
సులభంగా ధన సంపాదనకు ఆకర్షితుడయ్యాడు

ఎదుటి మనిషిని ఎలాగైనా మోసగించి
తన బ్యాంక్ బ్యాలన్స్ పెరిగితే చాలనుకుం-
టున్నాడు

సైబర్ నేరగాళ్ల వలలో ఎందరో
అమాయకులు చిక్కుకుంటున్నారు
తమ ఖాతాలో సొమ్ము నిల్లవుతూంటే
గుడ్లప్పజెప్పి చూస్తున్నారు .. ఏమీ
చేయలేక

సైబర్ నేరగాళ్లకే , పదవ క్లాసు
కూడా పాసవని వాళ్ళకే, అంతంత
తెలివితేటలుంటే - పెద్ద చదువులు
చదువుకున్న మన విజ్ఞానమంతేనా!!

ఈ నేరగాళ్ల కుట్రపూరిత
చర్యలను అరికట్టలేమా?
మోసగాళ్ల మనసు మార్చలేమా?
వాళ్ళ నైజమంతే అనుకోవాలా?

అవును... మనం మారాలి ... కాలంతో
మారాలి
ప్రపంచాన్ని కబళించేస్తున్న

మహమ్మారి రక్కసి కరోనా
విశ్వమానవ విఘాతానికి
అర్రులు చాస్తూ అంగలు వేస్తుంటే...

వయసుతో సంబంధం లేకుండా
కులమూ... జాతితో సంబంధం లేకుండా
దేశ ...విదేశాలనే తేడాలే కాకుండా
అందరినీ సమదృష్టితో చూసే

సర్వ నాశనానికి పాల్పడే
కరాళ దంష్ట్రి కరోనాను
ధైర్యంగా ఎదుర్కొంటున్న
వీరులకు అనేక వందనాలు..

డాక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు, సేవా తత్పరులు
ప్రాణాలకు తెగించి, ధైర్యంగా,
సమర్ధవంతంగా పోరాడి, గెలిచిన
మహావీరులు ... మన యోధులు

మనిషిలో మంచితనం
తాబేలు నడక నడుస్తుంటే...
ఇప్పటివరకు ... కుటిలత్వం
చిరుతలా పరుగులు తీసింది

కానీ ఇప్పుడు ఈ కరోనా
మనకు డిసిప్లిన్ నేర్పింది
పొరుగువారికి సహాయత నేర్పింది

అందరినీ ఆదుకొమ్మంది
ముఖానికి మాస్కులు అలవాటు చేసింది
బయట విందు వినోదాలేమీ వద్దంది
సోషల్ డిస్టెన్స్ పాటించమని అంది
అందరికీ వాక్సినేషన్ తప్పదని అంది


అవును ... ఇప్పుడు మనమంతా మారాము
ఎదుటి మనిషికి సేవాతత్పరతతో సహాయ-
పడ్డాము
కరోనా ఉధృతిని, మరణ తీవ్రతను తగ్గిం-
చాము
వ్యాక్సినేషన్ తో రోగనిరోధక శక్తిని పెంచు-
కున్నాము

మారాము .... నిజమే...
కానీ ఇంకా మారాలి....
చెడుపై విజయం సాధించాలి...
మనసులనుంచీ, మనుష్యులనుంచీ...
చెడును నిర్జించి, మంచిని పెంచాలి...

అవును... మనమూ మారాలి
కాలంతో మారాలి
స్నేహభావము ... సేవాభావము అలవరచు-
కోవాలి


2021 వింబుల్డన్ విజేత ఆష్లే బార్టీ

RNI No. TELTEL/2011/39497 JULY 2021 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication: 1st July Date of Posting: 8th July




Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.